**తెలంగాణలో 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ మెనూ**

రాష్ట్రంలో 10వ తరగతికి సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి తాజాగా మెనూ రూపొందించారు తృణధాన్యాలతో చేసిన బిస్కెట్లు (మిల్లెట్ బిస్కెట్లు), పల్లీ చిక్కీ, ఉడకబెట్టిన బొబ్బర్లు (పెద్ద శనగలు

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

**వైసీపీ కీలక నేతలతో భేటీ అయిన జగన్**

తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ కీలక నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, కురసాల కన్నబాబు, కారుమూరి నాగేశ్వరరావు, తోట త్రిమూర్తులు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో... పలు చోట్ల డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు

సూర్యాపేట | బుధవారం | 05-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 353 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కేసీఆర్‌కు ప్రధాని మోదీ లేఖ

- ఇటీవల కన్నుమూసిన కేసీఆర్ సోదరి సకలమ్మ
- కేసీఆర్ కు సంతాప సందేశాన్ని పంపిన మోదీ
- ఆమె మరణ వార్తతో దిగ్భ్రాంతి చెందానన్న ప్రధాని



(న్యూఢిల్లీ,ఫిబ్రవరి04) బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్క చీటి సకలమ్మ ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఇవాళ ఆమె దశ దిశ కర్మ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కు ప్రధాని మోదీ సంతాప సందేశాన్ని పంపారు. కేసీఆర్ కు లేఖ రాశారు.అక్క మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్ కు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. సకలమ్మ మరణవార్త తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని చెప్పారు.

## రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపింది


**రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ**

- లోక్ సభలో ప్రధాని మోదీ స్పీచ్
- రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని వెల్లడి
- గత ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



(న్యూఢిల్లీ,ఫిబ్రవరి04) రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. నా ప్రభుత్వాన్ని మూడోసారి కూడా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానంటూ మోదీ తన ప్రసంగం ప్రారంభించారు.

రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. "గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు... పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి!



## బీఆర్ఎస్ నేతలు కుల గణన సర్వేలో పాల్గొనలేదు

- బీఆర్ఎస్ నేతలు కుల గణనలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని నిలదీత
- బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా కుల గణన సర్వేలో పాల్గొనలేదన్న ముఖ్యమంత్రి

(హైదరాబాద్,ఫిబ్రవరి04,) కుల గణన సర్వేపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు కుల గణన సర్వేలో పాల్గొనలేదని ఆయన విమర్శించారు.అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సర్వేలో పాల్గొనని వారికి ఈ సభలో మాట్లాడే అవకాశం ఇవ్వవద్దని సభాపతికి ఆయన విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా సర్వేలో పాల్గొనలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. సర్వే ఫారంలో భూముల వివరాలు అడిగే కాలమ్ ఉన్నప్పటికీ ఎవరూ సమాచారం ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. భూముల వివరాలు అడిగితే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు భయపడి సర్వేలో పాల్గొనలేదని ముఖ్యమంత్రి ఆరోపించారు.

## తెలంగాణ సచివాలయానికి బాంబు బెదిరింపు

- మూడ్రోజులుగా బెదిరింపు కాల్స్
- తనిఖీలు నిర్వహించి బాంబు లేదని గుర్తించిన పోలీసులు
- నిందితుడిని అదుపులోకి పోలీసులు



(హైదరాబాద్,ఫిబ్రవరి04) తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. మూడు రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. బెదిరింపు కాల్స్ నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించగా ఎక్కడా బాంబు లేదని తేల్చారు.

## ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ సానుకూలం: కేటీఆర్

- వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్న కేటీఆర్
- 2001 నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టతతోనే ఉందని వెల్లడి
- బీసీల విషయంలో ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ శాసనసభ నుంచి వాకౌట్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి04,(నిజం చెపుతాం)ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ సానుకూలంగా ఉందని, ప్రభుత్వం నిర్ణయాన్ని తాము సమర్థిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అంశంపై ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వర్గీకరణకు మద్దతు తెలుపుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని ఆయన వెల్లడించారు. 2001 సంవత్సరం నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరితోనే ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మరొక అస్థిత్వ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న మంద కృష్ణ మాదిగను గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్, టీఎమ్మార్పీఎస్, ఇతర సంఘాలకు కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉన్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఉన్న నిజాయతీని గుర్తించాం కాబట్టే ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మద్దతు ఇచ్చామని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాటంలో అమరులైన కుటుంబాలను కేసీఆర్ ఆదుకున్నారని తెలిపారు.బీసీల విషయంలో ప్రభుత్వ వైఖరి సరికాదంటూ బీఆర్ఎస్ శాసనసభ నుంచి వాకౌట్ చేసింది. బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

## తీన్మార్ మల్లన్న ఇతర కులాలను దూషించడం సరికాదు

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**తీన్మార్ మల్లన్నకు బీ ఫారం ఇచ్చి గెలిపించుకున్నాం**

- జిల్లాకు మంత్రిగా ఉన్న నేను... పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని కోరుకుంటానా?
- వ్యక్తిగతంగా విమర్శిస్తే పట్టించుకోనని, ఒక కులాన్ని దూషించడం సరికాదు



(హైదరాబాద్,ఫిబ్రవరి04) తీన్మార్ మల్లన్న బీసీ సభను ఏర్పాటు చేసి ఇతర కులాలను దూషించడం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీసీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై సొంత పార్టీలోని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేను తప్పుబట్టారు. ఒక సామాజిక వర్గం బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చేస్తోందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు.గెలుపోటములను నిర్ణయించేది వ్యక్తులు కాదని, ప్రజలని గుర్తించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పని చేశామన్నారుభారీ ర్యాలీ నిర్వహించి, అన్ని వర్గాలను మెప్పించి అతనిని గెలిపించుకున్నామని మంత్రి తెలిపారు.



## తెలంగాణలో కుల గణన దేశానికే ఆదర్శం

(హైదరాబాద్,ఫిబ్రవరి04) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లోనూ చంద్రబాబు ప్రభుత్వం కుల గణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ కుల గణన చారిత్రాత్మకమని ఆమె అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆమె ఒక ట్వీట్ చేశారు."తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం.

## తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘం నేతల ఫిర్యాదు

- వరంగల్ లో బీసీ సభను నిర్వహించిన తీన్మార్ మల్లన్న
- కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్



(హైదరాబాద్,ఫిబ్రవరి04) కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ రెడ్డి సంఘం నేతలు పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. తమ కులాన్ని దూషించారని, వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమ వలసదారుల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్

- అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం
- అక్రమ వలసదారులను ఎన్నాళ్లు పోషిస్తారని ప్రశ్న

(న్యూఢిల్లీ,ఫిబ్రవరి04) అక్రమ వలసదారుల అంశంలో అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. 63 మంది విదేశీయులను నిరవధికంగా నిర్బంధ కేంద్రాల్లో ఉంచడం పట్ల అసంతృప్తి వెలిబుచ్చింది. అక్రమ వలసదారులను రెండు వారాల్లోగా వారి స్వదేశాలకు పంపాలని అసోం ప్రభుత్వాన్ని ఆదేశించింది.



## దూసుకుపోయిన స్టాక్ మార్కెట్లు..



- సెన్సెక్స్ 1,397 పాయింట్లు అప్
- అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు
- 378 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 4.76 శాతం లాభపడ్డ ఎల్ అండ్ టీ

(న్యూఢిల్లీ,ఫిబ్రవరి04) దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో మన సూచీలు రాణించాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,397 పాయింట్లు పెరిగి 78,583కి చేరుకుంది. నిఫ్టీ 378 పాయింట్లు లాభపడి 23,739 వద్ద స్థిరపడింది.

# పేద ప్రజల ఆరోగ్యని కి ఆర్దిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి4,(నిజం చెపుతాం): మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెంధిన కొల్లూరి పద్మ కు 31,000 ముప్పై ఒక్క వేయి రూపాయల చెక్కును మాజీ సర్పంచ్ ధోనూరు జైపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేసారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాలవారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రాణాపాయస్థితిలో ఉన్న నీరుపేదలకు వైద్యానికి అయ్యేకర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహానిది ద్వార రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుర్వి ముత్యాలు,ఐఎన్ టియుసి మండల అధ్యక్షులు దౌల గణేష్,గ్రామశాఖ అధ్యక్షులు కేసాని రాజు,సుర్వి నరేష్,దౌల నవీన్,మేకల సత్తయ్య,తదితరులు,పాల్గొన్నారు.



# బీసీల అణచివేత ధోరణి - కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి



## -బీసీ యువజన సంఘం నాయకులు తిరుమలగిరి అశోక్ ఆరోపణ

మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం న్యూస్) హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో బీసీ ల జనాభా లెక్కలను తక్కువగా చూపిస్తూ బీసీల హక్కులను దారుణంగా అణగదొక్కే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆరోపించారు. బీసీ యువజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014లో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీలు 56 శాతం మంది ఉన్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల జనాభాను 46 శాతం గా తగ్గించి చూపడం బీసీలకు జరిగిన ఘోరమైన అన్యాయమని విమర్శించారు. అశోక్ మాట్లాడుతూ, గతంలో కేవలం 7 శాతం మాత్రమే ఉన్న అగ్రవర్ణాల సంఖ్య ఇప్పుడు 13 శాతం కు పెరిగిందని, అదే సమయంలో బీసీల సంఖ్య 56 శాతం నుంచి 46 శాతం కు ఎలా తగ్గిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ బీసీ వ్యతిరేక ధోరణికి స్పష్టమైన నిదర్శనమని ఆయన ఆరోపించారు. అగ్రవర్ణ రిజర్వేషన్లను కాపాడుకోవడం కోసమే బీసీలను తగ్గించినట్టుగా లెక్కలు సవరించి, అడ్డదారిలో బీసీల హక్కులను తుంచుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీసీలను నిర్లక్ష్యం చేస్తూ, వారి హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఈ పరిస్థితిని వ్యతిరేకిస్తూ బీసీలు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని బీసీ యువజన సంఘం నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమాచారి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సునీత, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మార్కండేశ్వర జాతరలో పాల్గొన్న ఉప్పల లింగస్వామి, దోనూరు జైపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి4,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర స్వామి జాతర నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందుగుల బాలకృష్ణ,ఏపూరి సతీష్,చిలుకూరి శ్రీనివాసులు,సింగం కృష్ణ,ఏలె నరసింహ,మిర్యాల రాజరత్నం,కర్నాటి నవీన్ కుమార్,బద్దుల యాదగిరి,గంజి రాములు,దోర్నాల అంజయ్య,భక్తుల తదితరులు,పాల్గొన్నారు.



# చల్లూరు గోశాలలో జరుగుతున్న అక్రమాలపై సీఐ కి ఫిర్యాదు

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి4(నిజంచెపుతాం)రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని సహాయోగ్ గోశాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం యాదగిరిగుట్ట రూరల్ సీఐ కి వినతి అందజేశారు. గోమాఫియాకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ఉమ్మడి జిల్లా కోకోల సందీప్, యాదాద్రి జిల్లా కన్వీనర్ మార్క శ్రవణ్, దూశెట్టి పవన్ కుమార్, నల్ల గణేష్, బోగ జ్ఞానెందర్,ఇమ్మడి ఓం ప్రకాష్,బూర్గు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# బయో ఎంజైమ్ ప్లాంట్ ప్రారంభం - క్యాన్సర్ రోగులకు ఉచిత మందుల పంపిణీ

మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో బోధిధర్మ బయో ఎంజైమ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిర్యాలగూడలో న్యాచురల్ బయో ఎంజైమ్ ప్లాంటు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇది ఆరోగ్య పరిరక్షణలో కీలకమైన ముందడుగని పేర్కొన్నారు. ఈ ప్లాంట్‌ను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా క్యాన్సర్ రోగులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోధిధర్మ ఆయుర్వేద పీఠం డాక్టర్ పండిత్ శ్రీనివాస్ మాట్లాడుతూ, క్యాన్సర్ రోగులకు నిరంతరం సేవ చేయడమే లక్ష్యంగా ఉచిత మందుల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్యం ద్వారా మొండి రోగాలను తగ్గించుకోవచ్చని, ఇది సైడ్ ఎఫెక్ట్స్ లేని పురాతన వైద్య విధానం అని పేర్కొన్నారు. మారుతున్న కాలంతో ఆయుర్వేద వైద్యం మరుగున పడుతున్న ఈ సమయంలో డాక్టర్ పండిత్ శ్రీనివాస్ బయో ఎంజైమ్



ప్లాంటును ప్రారంభించడం ప్రశంసనీయం అని, క్యాన్సర్ బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెన్సార్ బోర్డు డైరెక్టర్ ఉపేందర్ గుప్తా, డిసిఎంఎస్ జిల్లా మాజీ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ జెడ్పిటిసి ఆంగోతులు లలిత



హాథిరాం, మాజీ డిసిసిబి డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు వనం మదన్మోహన్, బిఎంఎస్ డాక్టర్ సుప్రియ, బయో ఎంజైమ్ పీఠం ఎండి కొండా మాధవి, డాక్టర్ మునీర్, మాజీ సర్పంచులు గడగోజు ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, కీర్తి సంతోష్ రాజ్, భీష్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ శిక్షణా కార్యక్రమం

మోటకొండూరు: ఫిబ్రవరి 04(నిజం చెపుతాం) యాదాద్రి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ శిక్షణా కార్యక్రమాన్ని డాక్టర్ విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా స్థానిక డాక్టర్ విజయ్ మాట్లాడుతూ... ఈనెల 10వ తేది నాడు జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు(ఆశాలు) అంగన్వాడి టీచర్లు, అన్ని పాఠశాలలకు సంబంధించిన టీచర్లు సహకారంతో ప్రతి ఒక్క పిల్లవానికి ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర చెంచాతో పొడిచేసి నీళ్లలో





కలిపి త్రాగిస్తారని, రెండు నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు పూర్తి మాత్ర చెంచాలతో పొడిచేసి నీళ్లలో కలిపి తాగిస్తారని,మూడు నుండి19 సంవత్సరాల పిల్లలకు మాత్ర నెమలి చప్పరించిన తర్వాత నీరు త్రాగవలెనని చెప్పారు. ఆరోజు మింగని పిల్లలకు 15 ఫిబ్రవరి 2025న మాప్ ఆఫ్ రౌండ్ లో మింగిస్తారని తెలిపారు. ఏ.ఈ.ఎఫ్ఐ. మాత్రం మింగిన తర్వాత ఏ రకమైన దుష్పరిణామాలు వచ్చినచో వెంటనే సంబంధించిన ఆరోగ్య సిబ్బందికి మరియు వైద్యాధికారికి తెలియజేసి 108 ఆర్బిఎస్కె వాహనం ద్వారా దగ్గర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ మాత్రలు ఇంటి వద్ద వేసుకోకూడదు అని,ఖాళీ కడుపున ఉన్నవారికి ఇవ్వకూడదని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్కే,హారిక, పార్వతమ్మ,హెచ్.ఈ.ఓ నరసింహ సూపర్వైజర్స్ సుగుణ,అంజుమ్,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరు సహాయోగ్ గోశాలలో జరుగుతున్న అక్రమాలపై తహసీల్దార్,ఎస్ఐ కి ఫిర్యాదు

## - విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి, విహెచ్ పి, బజరంగ్ దళ్

రాజాపేట,ఫిబ్రవరి4(నిజంచెపుతాం)రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని సహాయోగ్ గోశాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేయాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ రాజాపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ దామోదర్ యాదవ్, ఎస్ ఐ అనిల్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ నాయకులు మాట్లాడుతూ గోశాల నిర్వాహకులు గోశాలను సందర్శించుటకు వచ్చే గో ప్రేమికులను ఎవరిని గోశాలలోకి అనుమతించడం లేదని సేవ పేరుతో గోమాఫియాకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ మార్క శ్రవణ్,విహెచ్ పి మండల అధ్యక్షులు బోగ జ్ఞానెందర్, మండల కార్యదర్శి ఇమ్మడి ఓం ప్రకాష్,బూర్గు సంతోష్ రెడ్డి,బజరంగ్ దళ్ మండల సంయోజక్ సట్టు నాని, ప్రకాష్ , రమేష్, నవీన్, గణేష్,నీలచందు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రా పటానికి పాలాభిషేకం

## - బిజెపి పార్టీ సీనియర్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 04(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ము ఆధ్వర్యంలో బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని రంగాల అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రా పటానికి భువనగిరి పట్టణ కేంద్రంలో వినాయక చౌరస్తా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా మాట్లాడుతూ... 2025,26 సంవత్సరానికి కేంద్రం ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్లో దేశం అభివృద్ధి పరంగా ఆర్థికంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే బడ్జెట్ ఇది అని గ్రామాల్లో ఉండే రైతులకు మొదలుకొని నగరంలో ఉండే వ్యాపారులు ప్రజలకు రక్షణ రంగానికి క్రీడాకారులకు,విద్యా,వైద్య,శిశు సంక్షేమం,సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బడ్జెట్ అందించిన ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్,భారత ప్రధాని నరేంద్ర మోడీ



ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జన్నంపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి,పట్నం శ్రీను,మాజీ భువనగిరి మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మాయ దశరథ,పడమటి జగన్ మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్లు,నీలం రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ల బిక్షపతి,మాజీ కౌన్సిలర్లు ఉదయగిరి విజయ్



కుమార్,నల్లమాస సుమ,చిట్టిప్రోలు శ్రీధర్,నాగెల్లి శ్రీనివాస్ రెడ్డి,మహమూద్,రామకృష్ణ,కిషన్ జీ,శ్రీశైలం,మంగు నర్సింహా రావు,క్రాంతి,నాగరాజు,మల్లికార్జున్,కొండల్,రాజ్ కుమార్,రమేష్,బాలశంకర్,మట్ట ఆంజనేయులు,నల్లమాస కుమార్,ప్రేమ్ కుమార్,కనుకుర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమానికి తరలి రావాలి

## -బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పల్లెర్ల నరసింహ

వలిగొండ ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం)మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతులు అనే కార్యక్రమాన్ని మండలంలోని మాదిగ సోదరులు, అదేవిధంగా తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొనాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు పల్లెర్ల నరసింహ మంగళవారం పిలుపునిచ్చారు. స్థానిక మండల పార్టీ




కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి మాదిగ సోదరులే కాకుండా బహుజనులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోల్ల సుదర్శన్, బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు కనతాల అశోక్ రెడ్డి, డోగిపర్తి సంతోష్, బచ్చు శ్రీనివాస్, గంగాధర్ దయాకర్, ఎదురుగట్ల వెంకటేశం, రంజిత్ రెడ్డి, ఆమనగంటి శివకుమార్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో అక్రమాలు విజిలెన్స్ జోక్యం అవసరం

### -బీసీ ఉద్యమ నేత లింగంగౌడ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం న్యూస్)ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యా ప్రమాణాలు రోజు రోజుకు దిగజారుతున్నాయని, వాటిని మెరుగుపరచడానికి ఉన్నత విద్యా మండలి ప్రత్యేక చొరవ తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ప్రొఫెసర్లు అందుబాటులో లేరని, ల్యాబ్‌లు నాసిరకంగా మారాయని, వసతులు అరకొరగా ఉన్నాయన్నారు. లక్షల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇంజనీరింగ్ కళాశాలల బండారం బయటపడాలంటే ఉన్నత విద్యా మండలి, విద్యాశాఖ, విజిలెన్స్ ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఊర శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు గోదా రవీందర్ పాల్గొన్నారు.

# లక్ష డప్పులు- వెయ్యి గొంతులకు భారీగాతరలి రండి



రాజాపేట, ఫిబ్రవరి4 (నిజంచెపుతాం) ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈనెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని. ఎమ్మార్పీఎస్ రాజాపేట మండలాధ్యక్షుడు మోత్కుపల్లి నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం నర్సాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఎస్సీ వర్గీకరణ అమలుకు మద్దతు తెలుపుతూ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్ మాదిగ,దుబ్బాసి శీను మాదిగ,ప్రకాష్ మాదిగ, గోల్లూరి ప్రభాకర్ మాదిగ,ముక్క రవిప్రకాష్ మాదిగ, రాంగళ్ళ శీను మాదిగ,దగ్గుల విష్ణు మాదిగ,అమరేందర్ మాదిగ,దుబ్బాసి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివభక్త మార్కండేయ స్వామి 39,వ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి రాజు దంపతులు



### - శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవి భావనారుషి స్వామి వారి కళ్యాణ మహోత్సవం..

చౌటుప్పల్,ఫిబ్రవరి 4(నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 11,వ వార్డులో మంగళవారం శ్రీ శివభక్త మార్కండేయ స్వామి39,వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, రామలగుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, శివభక్త దేవాలయం అధ్యక్షుడు గోశిక నరసింహ,ప్రధాన కార్యదర్శి గోశిక భావనాఋషి,బడుగు సుజాత నర్సింహ,గంజి వెంకటేశం,బడుగు మాణిక్యం,గోశిక వినయ్,గుర్రం పాండురంగం,బాల్యం వెంకట చలపతి,గోశిక కరుణాకర్ మరియు పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేశ్వర దేవస్థానం జాతరలో పాల్గొన్న మాజీ అధ్యక్షులు విడం రవీందర్



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 4 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవస్థానం వారు 26వ వార్షికోత్సవ జాతరను నిర్వహిస్తున్నారు. నేపథ్యంలో మార్కండేశ్వర దేవస్థానం మాజీ అధ్యక్షులు విడం రవీందర్ దేవస్థానానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మేకని రామకృష్ణ,దోర్నాల సత్యనారాయణ,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### - ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలి

### -కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

వలిగొండ ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం)యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం వలిగొండ మండలంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో హామీలు ఇవ్వడం ఆ తరువాత, ఆ హామీల అమలును మర్చిపోవడం నీచ, స్వార్థ రాజకీయాలకు తార్కాణమని ఆయన అన్నారు. ఇటీవల కేంద్ర సహాయ మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి కల్పన కోసం నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని విద్య, వైద్యం, ఉద్యోగకల్పన రంగంలో ప్రతిపాదనలన్నీ డొల్లగానే ఉన్నాయని, ఉద్యోగకల్పనా రంగం ఉద్యోగాలులేని రంగంగా మారిందని వాపోయారు. మోదీ ప్రభుత్వ తొలి పదేళ్లకాలంలో ఉద్యోగాల కల్పనే లేదని అన్నారు. మోదీ ప్రభుత్వకాలంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆర్థిక మంత్రి నానాతంటాలు పడ్డారని ఆరోపించారు. సమ్మిళిత అభివృద్ధి, యువత సాధికారత, ఆర్థికరంగ వృద్ధి, పచ్చదనం వృద్ధి అవకాశాలను అపారంగా వినియోగించుకోవడం, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులు లాంటివి ప్రతిపాదించారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా నిరుద్యోగులకు అన్యాయం చేశారనే గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించారనే అంశాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మార్చిపోవద్దని ఆయన హితవు పలికారు. నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందే వరకు నిరుద్యోగ భృతి 3116 రూపాయల హామీని తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గ్రామీణ, జిల్లా స్థాయి నుండే యువజన సాధికారత కోసం నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి సన్నద్ధత చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ యువత నిరంతరం సమాజంలోని అంతరాలపై పోరాడాలని, శాస్త్రీయ భావజాలం వైపు ఆలోచనలు చేసేలా యువతను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా నేడు స్వార్థ పూరిత రాజకీయాలను భూస్థాపితం చేసేందుకు యువత



రాజకీయాలకు ఆకర్షితులు కావాలని, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేలా మంచివైపు చూడాలని అందుకు సమసమాజ స్థాపన కోసం పాటుపడుతున్న వామపక్ష రాజకీయ పార్టీలకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సలిగంజి వీర స్వామి, ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ. నయీమ్, సుద్దాల సాయి కుమార్, మొగుళ్ళ శేఖర్ రెడ్డి, తోటకూర శేఖర్, బత్తిని నరేష్, మెట్టు లక్ష్మీ నారాయణ, మామిడికాయల నరేష్, సంగీ అరవింద్, కాలే మల్లేష్, బెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన: బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

మునుగోడు ఫిబ్రవరి04 (నిజం న్యూస్): కేంద్ర బడ్జెట్లో ప్రవేశపెట్టిన మధ్య తరగతి కుటుంబాలకు వార్షిక ఆదాయం 12 లక్షల వరకు ఎలాంటి ఇన్కమ్ టాక్స్ లేకుండా ప్రవేశపెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య గారి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు నాగవర్షిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగిందని బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్బి, బి జెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మొగుదాల లింగ స్వామి, అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, ఏర్పుల క్రాంతి కుమార్, బొల్గురి కృష్ణ, సీనియార్ నాయకులు పందుల నర్సింహ, దాం విష్ణు, బిజెవైయం ప్రధాన కార్యదర్శి ఒడిగ స్వామి, ఓ బిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెలికంటి రమేష్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శంకర్, పోలే వెంకటేశ్వర్లు, పందుల నరేష్, తదితరులు పాల్గొన్నారు...





# భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

చౌటుప్పల్,ఫిబ్రవరి 4(నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన నాగం వర్షిత్ రెడ్డి మంగళవారం చౌటుప్పల మండలానికి విచ్చేసిన సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రా రావు గార్లకు మల్కాపురం గ్రామంలో గల శ్రీ ఆందోల్ మైసమ్మ ఆలయం వద్ద చౌటుప్పల్ మండలం మరియు మున్సిపల్ బిజెపి పార్టీ,బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి,పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగిడి మనోహర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ రామచంద్రా రావు,జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గార్లను బిజెపి నాయకులు శాలువాలతో సత్కరించారు. అనంతరం డాక్టర్ నాగ%శీ% వర్షిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ స్వాగత కార్యక్రమంలో దూడల భిక్షం గౌడ్,కైరంకొండ అశోక్,కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, రమణగౌని శంకర్,చినుకుని



మల్లేశం,కంది లక్ష్మారెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్,దాసోజు బిక్షమాచారి,శాగా చంద్రశేఖర్ రెడ్డి, పబ్బు వంశీ గౌడ్,కట్ట కృష్ణ,మునగాల తిరుపతి రెడ్డి,పోలోజు శ్రీధర్ బాబు, వనం ధనంజయ,కడవేరి పాండు,మిరియాల రవి,కడారి ఐలయ్య, నందగిరి వెంకటేశం, ప్రభాకర్ రెడ్డి,చింతల ఎల్లేష్,పందుల




శరత్, సిలువేరు భాస్కర్, అంతటి శివ,పల్లె వెంకటేష్,తోకల సాయి,అల్మాస్ పేట గౌతమ్,చెన్నగొని శివ, అయితగోని వినయ్,గట్టు పవన్,సంతోష్, సాయి,పల్లె వెంకటేష్,నాతి సురేష్,నందగిరి కార్తీక్,నూకల సాయి తదితరులు పాల్గొన్నారు.

# మంచానికే పరిమితమైన పేదింటి యువకునికి హైదరాబాద్ లో కార్పొరేట్ వైద్యం

### - ఇచ్చిన మాటప్రకారం మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి



చౌటుప్పల్,ఫిబ్రవరి 4(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో సంవత్సరం క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ వెనుక నుండి ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన తెగుళ్ల భాను అనే యువకుడిని జనవరి 26న మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. భాను కోలుకోవడానికి ఆర్థిక సాయంతో పాటు హైదరాబాదులో మెరుగైన చికిత్స అందిస్తానని ఆరోజు కుటుంబానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామి ఇచ్చారు. వెంటనే తన సిబ్బంది ద్వారా బాను వైద్య రిపోర్టులు తెప్పించి హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో డాక్టర్ల ను కన్సల్ట్ అయ్యారు. మంగళవారం ఉదయం తన సొంత ఖర్చులతో చిన్న కొండూరు గ్రామానికి ప్రత్యేక అంబులెన్సు పంపించి భానును అపోలో ఆసుపత్రికి తీసుకొచ్చి మెరుగైన వైద్యం చేయిస్తున్నారు. వైద్యం ఎలా అందుతని స్వయంగా ఆసుపత్రికి వెళ్లి డాక్టర్స్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందిచాలని డాక్టర్లను కోరారు. పేదలమైన మాకు దగ్గరుండి చికిత్స చేయిస్తున్న కోమటిరెడ్డి రాజ్గోపాల్ రెడ్డిని భాను కుటుంబ సభ్యులు హత్తుకుని కన్నీటి పర్యంత మయ్యారు. భాను కోలుకునేల చేస్తానని కుటుంబ సభ్యులకు మరోసారి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఇంజ మహేష్ మాదిగను సన్మానించిన:బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్



రాజపేట,ఫిబ్రవరి4 (నిజంచెపుతాం) రాజపేట మండల నరసాపురం గ్రామంలోఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ఇంజ మహేష్ మాదిగను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మరియురాజపేట మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రగుంట ప్రభాకర్,మోత్కుపల్లి నవీన్, కొమ్మ ప్రకాష్, దగ్గుల విష్ణు,గొల్లూరి ప్రభాకర్,రవి ప్రకాష్, దుబ్బాసి శ్రీనివాస్,అంబేద్కర్ మాదిగ తదితరులు ఉన్నారు. ఇంజ మహేష్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతుల ఉసురు పోసుకుంటున్నా రేవంత్ సర్కార్

## - కెసిఆర్ హాయంలోనే రైతు రాజు
## - మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి (నిజం చెపుతాం)రైతులలో ఆత్మస్థైర్యం నింపేందుకే అధ్యయన కమిటీ పర్యటన.కె.సి.ఆర్ హయాములో రైతు రాజు..కాంగ్రెస్ హయాములో రైతుల ఆత్మహత్యలు.రైతుల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్.మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ చైర్మన్ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి.ఇబ్రహీం పట్నం, తదితర ప్రాంతాలలో కమిటీ సభ్యులతో కలసి విస్తృతంగా పర్యటించారు.కోరుట్ల నియోజక వర్గం ఇబ్రహీం పట్నంలో రుణ మాఫీ కాక రైతు భరోసా లేక దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటాం అని మనోధైర్యం నింపారు.అనంతరం జరిగిన సమావేశములో మాట్లాడుతూ దగాపడ్డ రైతుల సమస్యల చూసి చలించిన కె.సి.ఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టి రాష్ట్రాన్ని సాదించినారని అన్నారు.9సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణ మాఫీ రైతు భరోసా రైతు భీమా వంటి వినూత్న పథకాలు సృష్టించి నిముషం పాటు కూడా కరెంట్ కోత లేకుండా చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారని కొనియాడారు.వలసలు వెళ్లిన రైతులు తిరిగివచ్చి పాడిపంటలతో కుటుంబాలు విలసిల్లెల కె.సి.ఆర్ చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరిట 2లక్షల రుణ మాఫీ,రైతు భరోసా 15000,ధాన్యం పై 500బోనస్,కౌలు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని



రైతులను మోసం చేసిందని దుయ్యబట్టారు.రైతు సంక్షేమ పథకాలు యెగ్గొట్టడంతో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలములో 418మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం.



విచారకరమని అన్నారు.తమ పర్యటనలో రైతు కుటుంబాల బాధలు చూసి చలించిపోయినామని అన్నారు.చిన్నారులు కన్న తల్లి కన్నీటి చుక్కలు తుడువడం చూస్తుంటే కడుపు తరుకు పోతుందని విచారం వ్యక్తం చేశారు. రైతులలో ఆత్మస్థైర్యం నింపి మీ తరుపున బి.ఆర్.ఎస్ పార్టీ పోరాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన రైతు హామీలు అమలు చేసేవరకు పోరాడతామని కాబట్టి ఆత్మహత్యలు చేసుకోవద్దని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వందరోజులో రైతు బంధు,రైతు రుణ మాఫీ,రైతు భీమా,ఉపాధి,రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని 14నెలలు గడిచినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాడని ఖండించారు.

## వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన డి. నారాయణ



రేవల్లి మండల రిపోర్టర్ 04 (నిజం చెపుతాం) రేవల్లి మండలం లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన డి. నారాయణను జిల్లా అధికార ప్రతినిధి మని వర్ధన్ సాగర్ మరియు రేవల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్ శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇందులో భాగంగా రేవల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్ మాట్లాడుతూ మధ్యతరగతి రైతు సంక్షేమం పేదలకు అందరికీ సమన్యాయం చేసే విధంగా డ్రీమ్ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్, కిషన్, మోర్చా అధ్యక్షులు జమ్ములు, మండల ఉపాధ్యక్షులు రాము, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు కుమార్ మహబూబ్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పరశురాం, తిరుపతి, శ్రీకాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## సప్లమెంటరీ 2 ఓటరు జాబితా పరిశీలన: ఎంపీడీవో నరసింహారెడ్డి



రేవల్లి మండల రిపోర్టర్ 04 (నిజం చెపుతాం) రేవల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో కొత్త ఓటర్ల జాబితాను ఎంపీడీవో అధ్యక్షతన రేవల్లి మండలంలోని అన్ని పార్టీల అధ్యక్షుల సమక్షంలో కొత్త ఓటర్ల జాబితాను పరిశీలించడం జరిగింది.

## ఘనంగా రథసప్తమి ఉత్సవాలు



రేవల్లి మండల రిపోర్టర్ 04 (నిజం చెపుతాం) వ ం డ ల ం లో ని తల్పునూర్ గ్రామంలో రథసప్తమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పిట్టల కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం మంగళవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మంగళవారం సాయంత్రం తేరు రథయాత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ ఉత్సవాలలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

### - ముంపు గ్రామస్తుల దీక్ష విరమణ



గత 342 రోజులుగా కొనసాగిస్తున్న దీక్ష విరమిస్తున్నట్లు ముంపు గ్రామమైన బండరాయిపాకుల నిర్వాసితులకు రావలసిన పునరావాసం డబ్బులు మాకు వచ్చాయని, ముంపు గ్రామస్తులు సుకుమార్ రెడ్డి, పరమేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముంపు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్పేట మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




గోపాల్పేట మండలం రిపోర్టర్ తేదీ 4 మంగళవారం (నిజం చెబుదాం) సర్పంచుల పెండింగ్ బిల్లులు బీసీ కుల గణన తప్పుల తడాకా విషయంలో ఈరోజు హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో నిరసనకు పిలుపునివ్వడం జరిగింది ఇట్టి విషయంలో గోపాల్పేట మండల కేంద్రంలోని పోలీసు వారు టిఆర్ఎస్ నాయకులను నిరసనకు వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లెద్దుల బాలరాజు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మాజీ మతిన్ మాజీ ఎంపిటిసి కాశీనాథ్ మాజీ సింగల్ డైరెక్టర్ గాజుల శ్రీనివాసులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ టాక్స్,వాటర్ టాక్స్ వసూళ్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 04 (నిజం చెపుతాం)మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రాపర్టీ టాక్స్ వసూలు వేగవంతం చేయాలన్నారు. పన్నులు కట్టని వారికి తక్షణం నోటీసులు ఇవ్వాలని, అంతేకాకుండా పోస్టు ద్వారా నోటీసులు పంపాలని ఆదేశించారు. వాటితో పాటు నీటి కులాయి పన్ను వసూలు కూడా వేగవంతం చేయాలన్నారు. నోటీసులతోపాటు వాట్సాప్ ల ద్వారా మెసేజ్లు కూడా పంపించాలని, సూచించారు. మొండి బకాయిలు ఏవైతే ఉన్నాయో వాటిని ముందుగా వసూలు చేయాలని సూచించారు. నోటీసులు ఇచ్చిన వినని వారి ప్రాపర్టీపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాపర్టీస్ కొత్తగా అస్సెస్మెంట్ చేయాల్సినవి ఏవైనా ఉంటే కమీషనర్ దృష్టికి తీసుకు రావాలన్నారు.టాక్స్ వసూళ్లు, అసెస్మెంట్ జనరేట్ చేయడంపై కొత్త వార్డ్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. ప్రతి రోజు వార్డ్ అధికారులు డోర్ టూ డోర్ వెళ్లి ప్రాపర్టీ, వాటర్ టాక్స్ వసూళ్లు చేయాలన్నారు. వసూళ్లకు ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఇంటింటికి



వెళ్ళినపుడు రెవిజన్ పిటిషన్స్ కి కూడా అవకాశం ఉందని యజమానులకు తెలియజేయాలనీ సూచించారు. ఈ రెండు నెలల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు ట్యాక్స్ వసూలు చేయాలన్నారు.ప్రాపర్టీ టాక్స్, నీటి కులాయి టాక్స్ వసూలు గురించి మున్సిపాలిటీ వాహనాల ద్వారా మైక్ లో అనౌన్స్మెంట్ కూడా చేయాలన్నారు. వేగంగా నోటీసులు పంపడం పూర్తి చేయాలన్నారు. టాక్స్ వసూళ్ల కోసం బ్లాక్ ల వారీగా ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. కమర్షియల్ వాటిపైన ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.పురపాలక సంఘానికి సంబంధించి అద్దెకిచ్చిన దుకాణాలు ఏమైనా ఉంటే వాటి అద్దెలు కూడా వసూలు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్స్ కూడా పెంచాలని సూచించారు. ఈ విషయంలో సీరియస్ గా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ అధికారులు, వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో సైన్స్ ఫెర్ వేడుక

### - ముఖ్యఅతిథిగా వాకిటి శ్రీధర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 04 (నిజం చెపుతాం)మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో సైన్స్ ఫెర్ వేడుకల్లో ముఖ్య అతిధులు గా పాల్గొన్న జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జనుంపల్లి బీచుపల్లియాదవ్రీధర్ ని బీచుపల్లియాదవ్ ని వారిని శాలువాలతో సన్మానం చేసిన స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్.వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో సైన్స్ ఫేర్ వేడుకలు రెండో రోజు కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు, రెండో రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మరియు బి.ఆర్. ఎస్ మీడియా కన్వీనర్ జనుంపల్లి బీచుపల్లి యాదవ్ కార్యక్రమానికి హాజరై విద్యార్థుల ప్రయోగ నమూనాలు పరిశీలించారు, కొన్ని సైన్స్ నమూనాలు, మరియు ప్రాజెక్టులు, మెడికల్ క్యాంపులను సందర్శించి, విద్యార్థులను అభినందించారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ, పాఠశాలలో నిర్వహించే ఇలాంటి సైన్స్ ఫేర్ వేడుకలే విద్యార్థులను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తయారు చేసే వేదికలు అన్నారు, భారతదేశం 1969 లో ఇస్రోను ఏర్పాటు చేసిందని, భారత మొదటి ఉపగ్రహం ఆర్యభట్ట అని, భారతదేశం టెలివిజన్, టెలి కమ్యూనికేషన్, రేడియో మరియు వాతావరణ, ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపి శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఒకప్పుడు యుద్ధ విమానాలు, యుద్ధ ట్యాంక్, రాడర్ వంటి టెక్నాలజీకి ఇతర దేశాలపై ఆధార పడిన మన దేశం ప్రస్తుతం స్వదేశీ పరిజ్ఞానంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ఇతర దేశాలకు మన ఉత్పత్తులను ఎగుమతి చేస్తుందని మన దేశ గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ




కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు మా భూములే నష్టపోతున్నాం....

రేవల్లి మండల రిపోర్టర్ 04 (నిజం చెపుతాం) గౌరిదేవి పల్లి నాగపూర్ గ్రామాల రైతుల ఆవేదన ...మరొక మార్గం చూడాలని చిన్నారెడ్డికి వినతిపత్రం :పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కొరకై జనవరి 22వ తేదీన విడుదల చేసిన జీవో ఆర్టీ నెంబర్ 11 సంబంధించిన కాలువ మా గ్రామాల పరిధిలో కాకుండా మరొక చోట నుండి చేపట్టాలని కోరుతూ మంగళవారం హైదరాబాదులోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో నాగపూర్ గౌరీదేవి పల్లి గ్రామాల రైతులు ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేసి వారి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 200 ఎకరాలు , మిషన్ భగీరథ



స్కీంకు 50 ఎకరాలు అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో సుమారు 250 ఎకరాలు సుమారు 500 ఎకరాల భూమిని నాగపూర్ గౌరీదేవి పల్లి గ్రామస్తులు కోల్పోయారని నేడు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా మా గ్రామాల పరిధిలో వెళితే మా భూములు మొత్తం కోల్పోయి దినసరి కూలీలుగా మారుతామని తు తరాలకు సాంఘికంగా ఆర్థికంగా ఇబ్బందులకు లోనై మా పిల్లలు కూడా విద్యకు దూరమై సాంఘిక ఆర్థిక అసమానతులకు గురవుతారని వారికి తెలిపారు. మా యందు దయ ఉంచి మా భూములకు రక్షణ కల్పించాలని ప్రభుత్వం విడుదల చేసిన జీవో రద్దుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు దీనిపై చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరువు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# యండి, మహమ్మద్ కుటుంబానికి రావుల ఆర్థిక సహాయం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 04 (నిజం చెపుతాం)వనపర్తి నియోజకవర్గంలోనిపెబ్బేరు పట్టణంలో యండి మహమ్మద్ కుటుంబానికి రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. పెబ్బేరు మున్సిపల్ 10 వ, వార్డుకు చెందిన ఎండి మహమ్మద్ ఆనారోగ్యంతో నిన్న రాత్రి మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో చరవాణి లో పరామర్శించినారు, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు, స్థానిక నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు రావుల చంద్రశేఖర్ రెడ్డి 5000 /- ఐదు రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి,పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి. దిలీప్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వేణు గారు,సినియర్ నాయకులు రంగాపురం రాజ శేఖర్, సురేష్, అఖిల్ చారి తదితరులు యం.డి. మహమ్మద్ కుటుంబ సభ్యులకు రావుల పంపిన ఆర్థిక సాయం అందించిన వారిలో ఉన్నారు.

# నవజాత శిశువుల మరణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 04 (నిజం చెపుతాం)నవజాత శిశువుల మరణాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మంగళవారం వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అదేవిధంగా, 2024 లో జిల్లాలో నవజాత శిశు మరణాలు సంభవించిన నాలుగు కేసులపై సంబంధిత పీహెచ్సీ వైద్యులు, బాధితులతో వెబ్ ఎక్స్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరణాల గల కారణాలను వైద్యులు తెలపగా, బాధితులతో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నాలుగు కేసుల్లోనూ ప్రధానంగా శ్వాస సంబంధిత, నెలలు నిండకముందే జన్మించడం వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలుపగా, దానికి పరిష్కారానికి కావాల్సిన వెంటిలేటర్స్ సహా ఇతర సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువుల మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో డెలివరీలు చేయడంతోపాటు ఆ తర్వాత శిశువు పరిస్థితులపై కొద్దిరోజులు ఫాలోఅప్ కూడా చేయాలన్నారు.శిశువులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యముగా చిన్నపిల్లలలో పుట్టగానే శ్వాస ఆడక పోవడం,శరీరం ఉష్ణోగ్రతల సక్రమంగా ఉండకపోవడము, పోషకాహారం లోపం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇటీవల మరణించిన నవజాత శిశువులకు సంబంధించిన నాలుగు కేసుల బాధితులతో మాట్లాడుతూ శిశువు అత్యవసర స్థితిలో ఆసుపత్రికి వెళ్ళినప్పుడు వారికి సరైన విధంగా ఆస్పత్రి సిబ్బంది స్పందించారా లేదా అని అడిగారు. శిశువుకు అతి అవసర పరిస్థితి ఏర్పడి ఆసుపత్రికి వెళ్ళిన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా? ఉంటే సరిగానే స్పందించారా? అనే విషయాలను బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు.బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలి.జిల్లాలో బాల్యవివాహాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్యవివాహాలు సంఘటనలు దృష్టికి వస్తే వెంటనే బాధ్యులపై( తల్లితండ్రులు, వివాహాన్ని జరిపించిన వారు) వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని బాలల సంరక్షణ విభాగానికి ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం వెనకాడ వద్దని, తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏడాది కాలంలో బాల్యవివాహాలకు సంబంధించిన సంఘటనల జాబితా తీసుకుని చర్యలను ప్రారంభించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, జిటిఏ సుపరిండెంట్ రంగారావు, గైనకాలజీ విభాగ నిపుణులు కిరణ్మయి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డి సి పి ఓ రాంబాబు, వైద్యధికారులు సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామింగ్ అధికారులు, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్ ని కలిసిన నాయకులు



రాజన్న సిరిసిల్ల జిల్లా, పిబ్రవరి 4, (నిజం చెపుతాం) రాజన్నసిరిసిల్ల మున్సిపల్ కమీషనర్ గా, నూతనంగా బాధ్యతలు చేపట్టిన సమ్మయ్యని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు కౌన్సిలర్లు భూక్య రెడ్డి నాయక్, కుడికల రవి, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు చిన్నమనేని కమలాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుల్లపల్లి గౌతమ్, ఈ సంధర్భంగా వారు కమిషనర్ ని కలిసి పూల మాలలు వేసి శాలువాతో సత్కరించడం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 04 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఆస్పత్రిలోని అసంక్రమిత వ్యాధుల నివారణ (ఎన్ సి డి) విభాగాన్ని సందర్శించి పరిశీలించారు. అసంక్రమిత వ్యాధులపై రోగులకు అందిస్తున్న సేవలను గురించి తెలుసుకున్నారు. క్యాన్సర్, బిపి, షుగర్ రోగులకు అందిస్తున్న చికిత్సలపై ఆరా తీశారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ బారిన పడి చికిత్స పొంది కోలుకున్న మహిళ సైదమ్మను కలెక్టర్ సన్మానించి, అభినందించారు. అదేవిధంగా, క్యాన్సర్ నివారణ కోసం కృషి చేస్తున్న సిబ్బంది, నర్సులను, వైద్యాధికారులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా మాట్లాడుతూ వైద్యులు సమయానికి అందుబాటులో ఉంటున్నారా లేదా, సక్రమంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు.ఆస్పత్రిలో ఉన్న ఫార్మసీ స్టోరును సందర్శించిన కలెక్టర్ వైద్యులు రాసి ఇచ్చిన చీటీలను తీసుకుని ఫార్మసీ స్టోర్ సిబ్బంది మందులు ఈ సరిగ్గా ఇస్తున్నారా లేదా అనేది పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు అన్ని మందులు ఇక్కడే ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అనంతరం, ఆస్పత్రిలో అడ్మిట్ అయిన రోగుల వార్డులోకి వెళ్లి వారికి మెరుగైన సేవలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ ఏ సమయానికి వస్తున్నారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత డ్యూటీ డాక్టర్స్ రూమ్ ని సందర్శించి, బయోమెట్రిక్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, సూపరిండెంట్ రంగారావు, ఎన్ సి డి వైద్యులు రామచంద్ర, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొంగరపు జనార్ధన్ రెడ్డి

**- నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, పిబ్రవరి 4, (నిజం చెపుతాం)జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొంగరపు జనార్ధన్ రెడ్డిని నియమిస్తూ హైదరాబాదులో జరిగిన ఒక సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు అందించారని జిల్లా అధ్యక్షుడు వడ్డీక అనిల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్పిష్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఏర్పడిన ఎన్హెచ్ఆర్సిని బలోపేతం చేయాలని సూచించారు. ఈ సంధర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, జిల్లా అధ్యక్షుడు అనిల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన బాధ్యతను నిజాయితీగా నిస్వార్ధంగా నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా, పిబ్రవరి 4, (నిజం చెపుతాం) ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇతర రిజిస్టర్లు పరిశీలించి, ఫార్మసీ నిర్వహణ పై పలు సూచనలు చేశారు. రోజు ఓపీ, ఈ నెలలో అర్బన్ పీహెచ్ సీ పరిధిలో ఎన్ని డెలివరీలు కావాల్సి ఉందో ఆరా తీశారు. ప్రతి రోజూ దవాఖానలో 40 నుంచి 50 మంది వరకు వస్తారని, ఈ నెల లో అర్బన్ పీహెచ్ సీ పరిధిలో 22 కాన్పులు కావాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి వైద్యురాలు సాహితి తీసుకెళ్లారు. అనంతరం అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్ని కాన్పులు సర్కార్ ఆసుపత్రిల్లోనే అయ్యేలా చూడాలని, రోగులకు కావాల్సిన అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యూపిఎస్ఎఫ్ క్యాలెండరు ను ఆవిష్కరించిన మండల విద్యాధికారి



ఆదోని ఫిబ్రవరి 04 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) యూపిఎస్ఎఫ్ డివిజన్ ప్రెసిడెంట్ రామకృష్ణ మరియు సెక్రటరీ కునాల్ ఎం ఈ ఓ రాజేంద్ర ప్రసాద ను మర్యాద పూర్వకంగా కలిసి వారి చేత యూ పి ఎస్ ఎఫ్ క్యాలెండరు ను ఆవిష్కరించడం జరిగింది, అనంతరం బడ్జెట్ స్కూల్ సమస్యలపై చర్చించడం జరిగిందని ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ ఆర్టీ ఐ యాక్టు ప్రకారం ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును మాత్రమే తీసుకోవాలని సూచించారు. అంతే కాకుండా బడ్జెట్ పాఠశాల సమస్యలను అడిగి తెలుకొని, ఆ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని చెప్పడం జరిగిందని.అన్నారు రాష్ట్ర కమిటి సభ్యులైన సుదర్శన్ , శేఖర్, క్రిస్టోఫర్ కలిసి,బడ్జెట్ స్కూల్ వంటి అనేక సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యాశాఖ మంత్రి అయిన నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం అంద చేశారని ఎనిమిది సంవత్సరాలు ఉన్న పరిమిషన్ ను పది సంవత్సరాల కు పొడిగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని అధికారులకు తెలియజేయడం జరిగింది. ఇది యూపి ఎస్ ఎఫ్ సాధించిన ఘనతగ పేర్కొన్నారు

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం...





కాకినాడ, ఫిబ్రవరి 4 (నిజం ప్రతినిధి):శ్రీయుత కమిషనర్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల అనుసారంగా కాకినాడ జిల్లా నందు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4 వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహించడం జరిగింది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె నరసింహ నాయక్ మాట్లాడుతు ఎన్.సి.డి.3.0. సర్వే కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ మరియు స్క్రీనింగ్ ను, యు పిహెచ్ సి రామారావు పేట నందు ర్యాలీ నిర్వహించి క్యాన్సర్ పై అవగాహన కల్పించడం జరిగింది, ప్రకాశం స్ట్రీట్ పోస్టల్ నగర్ కాకినాడ నందు క్యాంప్ నిర్వహించడం జరిగినది. క్షేత్రస్థాయిలో పనిచేసి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, వార్డు, గ్రామ సచివాలయం ఆరోగ్య కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఇంట్లో 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించి అనుమానిత లక్షణాలు కలవారికి స్క్రీనింగ్ పరీక్షలలో సంబంధించిన ప్రశ్నావళి ద్వారా క్యాన్సర్ మరియు మధుమేహ పరీక్షలు నిర్వహించి దానికి సంబంధించిన వివరాలను సంబంధిత యాప్ లో పొందుపరచడం జరుగుతుంది, తద్వారా వారికున్న ఆరోగ్య సమస్యలపై తగు సూచనలు మరియు ఉచిత వైద్య అందించబడును వ్యక్తిగత పరిశుభ్రత, మద్యపానం, ధూమపానం, వ్యాధుల తీవ్రత గురించి మరియు కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరదాలని జిల్లా వైద్యాధికారి వైద్య సిబ్బందికి సూచించారు. రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ, ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు మహిళా ఆరోగ్య సిబ్బంది. ఇంటి వద్దనే చేస్తారని, వీటితో పాటు రక్తపోటు, మధుమేహం, స్త్రీలకు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి తెలిపారూ, మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు గోపి నెంబర్ 222 లో క్యాన్సర్ పై ప్రతి మంగళవారం మరియు గురువారం ప్రత్యేకమైన ఓపి నిర్వహించడం జరుగుతుంది క్యాన్సర్ స్క్రీనింగ్ లో ఎవరైనా అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే సంబంధిత ఆశ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు తీసుకొచ్చుటకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్పిడి, ఆర్బిఎస్కె పీఓ డా.ఆర్. ప్రభాకర్ గారు మరియు జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ లావణ్య గారు క్యాన్సర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రుక్మిణి మరియు ఎన్సీడి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఒకరి భూమినివేరొకరిపేరు మీద 1బి. వన్ సైడ్



నిజం చెపుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఫిబ్రవరి 4గోరంట్ల మండలం తహసిల్దార్ మీద,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ %ఢ%మానటరింగ్ కమిటీ సభ్యులు మరియు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ డా". చెరుకూరి గంగులయ్య %ఢ% హెచ్ ఆర్ సి సి ఐ సభ్యులు వడిగేపల్లి నాగరాజు, ముక్తాపురం గోవిందు గొల్లపల్లి నాగేంద్ర ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీల సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలోగా "కలెక్టర్ గారికి వినతి పత్రాలు ఇవ్వడము జరిగినది.. తర్వాత గోరంట్ల మండల బూడిది గడ్డపల్లి ఓబులు దాస్ 1945సం "లో కొనుగోలు చేసినభూమి వేరొకరి పేరు మీద 1 బి చేసిన విషయములో న్యాయం చేయమని కోరగా ఇద్దరి సమాచారం సేకరించి రాయకుండా కేవలం ఒక సైడ్ ఒకరి సమాచారం మాత్రమే రాసి గ్రీవెన్స్ పూర్తి చేసినారుఈ విషయం పుట్టపర్తి ఆర్టీవో తెలియజేస్తూ .. క్షుణ్ణంగా పరిశీలించి ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని కోరడం జరిగినది.. అందులకు ఆర్డిఓ స్పందించి దీనిపైన పూర్తి విచారణ జరిపించి తప్పకుండ మీకు న్యాయం చేస్తామని, ఐతే మాకు కకొంచెం సమయం కావాలని తెలియజేశారు.

## వేగం కన్నా-ప్రాణం మిన్న : కమిషనర్ భావన..




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 4:- కాకినాడ రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ రహదారి భద్రతా మాసోత్సవాలు-2025 అవగాహనా కార్యక్రమం స్థానిక పాత బస్టాండ్ డా.బీఆర్. అంబేద్కర్ భవనంలో జరిగింది. జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ కె. శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.వాహనదారులు వేగం కన్నా ప్రాణాలకు ప్రాధాన్యత ఇచ్చి తమ ప్రయాణాలు కొనసాగించాలని సూచించారు. నగరంలో అనేక రహదారులపై ఆటోలు, ఇతర వాహనాలు ఇష్టానుసారంగా కాకుండా క్రమపద్ధతిలో నిలుపుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నివారణకు అనేక చర్యలు చేపట్టామని వాహనదారులు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ సీఐ ఎన్. రమేష్ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సకాలంలో సమీప ఆసుపత్రులలో చేర్పించి చికిత్స అందించాలని కోరారు.రోడ్డు ప్రమాదంలో బాధితులకు సాయం చేస్తున్న వారిపై ఎటువంటి ఒత్తిడులు ఉండవని, సాక్ష్యాలు, కోర్టులు తదితర అంశాలపై నిబంధనలు పూర్తిగా రద్దు చేశారని, ప్రమాదం జరిగిన వెంటనే బాధితునికి చేసే సాయంపై ప్రభుత్వం తగిన పారితోషికం అందిస్తుందని అన్నారు. డిటివో మాట్లాడుతూ నిబంధనలు మేలుచేసేందుకే ఉన్నాయని వాటిని ప్రతి వాహనదారుడు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మోటారు వాహన ఇన్స్పెక్టర్లు హరనాథ్ రెడ్డి, మురళీకృష్ణ, లక్ష్మీ కిరణ్, గౌరీశంకర్, సాయిబాబా, మెడికల్ ఆఫీసర్ డా.పద్మావతి, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు, యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గా రాజశేఖర్ ని గెలిపించుకుందాం...

**- పట్టబద్రుల ఎన్నికల సమాయత్త అవగాహన సదస్సులో అబ్జర్వర్లు సుధాకర్, కుడిపూడి , కో ఆర్డినేటర్ పిల్లి..**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్/కరప నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 4 :-ఫిబ్రవరి 27న జరుగబోవు ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పేరా బత్తుల రాజశేఖరం విజయానికి కృషి చేసి గెలిపించుకోవాలని అబ్జర్వర్ సీతం రాజ్ సుధాకర్,శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ అబ్జర్వర్ కుడుపూడి సత్తిబాబు,కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి కోరారు. కో ఆర్డినేటర్ , మాజీ ఎమ్మెల్యేపిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి ఆధ్వర్యంలోకాకినాడ రూరల్ నియోజకవర్గం వలసపాకల, తూరంగి, కరప మండలం గొర్రిపూడి గ్రామాల్లో పట్టబద్రుల ఎన్నికల సమాయత్త అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సమావేశం ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్, విశాఖ సౌత్ ఇన్చార్జి, ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ సీతం రాజ్ సుధాకర్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్,నియోజవర్గ అబ్జర్వర్ కుడుపూడి సత్తిబాబు హాజరయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో మొదటి ప్రాధాన్యత ఓటు 1 వ నంబరు వ్రాసి ఓటు వేసేలా నూతనంగా ఓటు వచ్చిన వారికి అవగాహన కల్పించాలని బూత్, క్లస్టర్ ఇంచార్జి లకు దిశానిర్దేశం చేసి ప్రతి ముప్పై మంది కి అప్పజెప్పిన పట్టభద్రుల లిస్టను అతిధుల చేతులమీదుగా అందజేశారుఈ సందర్భంగా అబ్జర్వర్ లు సీతం రాజ్ సుధాకర్, కుడుపూడి సత్తిబాబు, కోఆర్డినేటర్ పిల్లి సత్తి బాబు లు మాట్లాడుతూ... కాకినాడ రూరల్ నియోజవర్గం సంబంధించి 12,939 పట్టబద్దులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారని వారిలో రూరల్ మండలంలో 10,472 మంది, కరప మండలంలో 2467పట్టభద్రులు ఉన్నారన్నారు.నియోజకవర్గంలో 15 బూత్లు ఉన్నాయని, పార్టీ ఆదేశాలతో ప్రతి 30 మంది ఓటర్లకు ఒక నాయకుడికి భాద్యతలుఅప్పగించడం జరుగుతుందన్నారు. సుమారు 450మందిని బూత్ ఇన్చార్జి లుగా నియమించి ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి నాయకులు కృషిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభి వృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని, ఏటా జాబ్కార్డు విడుదల చేస్తానని, మెగా డీఎ స్సీ తీస్తామని యువతను మోసం చేశారన్నారు. రాబోయే రోజుల్లో దశల వారీగా ప్రభుత్వ, ప్రైవే టు రంగాల్లో యువతకు



ఉపాధి కల్పించేందుకు ఆలోచన చేస్తున్నామన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖరంను అత్యధిక ఓట్లతో గెలిపించాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో పట్టా బద్రుల ఇంటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, క్లస్టర్ లు, బూత్ ఇన్చార్జి లు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే కేంద్ర బడ్జెట్

**- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం.**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4, (నిజం న్యూస్)కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో తెలంగాణ ఊసేలేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్.బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందని తెలిపారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది కల్పించేందుకు ఎలాంటి ప్రసంగం, పథకం లేదని నిరసనగా మంగళవారం రోజున స్థానిక వివేకానంద సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ , వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ ముష్టి వేసినట్టు ఊరట కల్పించారని తెలిపారు. దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేక పోయారని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. ఆదిలాబాద్లో సీసీఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఐఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు ఎరువుల సబ్సిడీ నిధుల్లో కోత రూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో రూ.12,76,338 కోట్లు, అంటే 25.2 శాతం వడ్డీల చెల్లింపునకే కేటా యించారని సాదుల శ్రీనివాస్ వివరించారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా రూ.10 వేల కోట్లు తగ్గించారని తెలిపారు. ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత విధించారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ దేశంలో రూ.25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చామని చెప్పునే 2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టానికి 2023-24లో రూ.89,154 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత బడ్జెట్లో రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్ప్లాన్ కింద చేసిన కేటాయింపులు ఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడడం లేదని పేర్కొన్నారు. ఈ వర్గాలకు కేటాయించిన నిధులను నోడల్ ఆఫీసర్ ద్వారా ఆవాసాలు, రహదారులు, తాగునీరు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పిస్తే ఆ వర్గాల్లో కొంతమేరకైనా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. దళితులకు 16 శాతం కేటాయించాల్సి ఉండగా, ఐదు శాతం నిధులు మాత్రమే కేటాయించారని విమర్శించారు. గిరిజనులకు ఏడు శాతం నిధులు కేటాయింపు నకు బదులు రెండు శాతం కేటాయించారని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు మూడు శాతంలోపే కేటా యింపులు న్నాయని పేర్కొన్నారు. పారి శ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు పన్ను రాయి తీలు, బ్యాంకుల అప్పుల ఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈ బడ్జెట్ను పారి శ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు. వలసలను, ఆత్మహత్య లను నిరోధించే విధంగా బడ్జెట్ను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య, ఆకుల రాజు,సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం, సమ్మెట రాజమౌళి, నాయక్, దుడ్డెల రామ్మూర్తి, రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న, హేమా నాయక్, చీపిరి యాకయ్య, చాగంటి భాగ్యమ్మ, మహమ్మద్ రజాక్, బానోతు వెంకన్న, బేతమల్ల విజయలక్ష్మి, మందుల మహేందర్, పట్ల మధు, సూర్య ప్రకాష్ , మచ్చ వెంకన్న, భూక్య రాజేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.%శ్రీ

## ప్రాధమిక దశలో చికిత్సతో కేన్సర్ నివారణ : సూర్య గ్లోబల్ డా.వీర్రాజు.




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 4 :- మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లతో కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని,కేన్సర్ ను ప్రాధమిక దశలో గుర్తించి తగిన చికిత్స పొందితే నివారణ సాధ్యమని సూర్య గ్లోబల్, టీమ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డా.బీహెచ్ పీఎస్. వీర్రాజు పేర్కొన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా మాధవపట్నం రైల్వే గేటు వద్ద నున్న సూర్య గ్లోబల్ హాస్పిటల్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డా.వీర్రాజు మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి పట్ల ఆందోళన వద్దని, అవగాహనతో నివరించవచ్చని అన్నారు.ప్రాధమిక దశలో గుర్తించి చికిత్స పొందితే 99శాతం నివారణ సాధ్యమన్నారు. ముఖ్యంగా మహిళల్లో కేన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయన్నారు. కేన్సర్ కు తమ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో అత్యాధునిక సాంకేతికతతో చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్ డా.కరుణ,రాజా, ఏవో తిరుపతి రావు, వైద్యులు, పిఎంపి అసోసియేషన్ ప్రతినిధులు, నర్సింగ్ కాలేజి ప్రతినిధులు, .విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సూర్యకిరణాలే మానవుని ఆరోగ్యాన్ని కాపాడుతాయి

**- టీటీడీ ప్రచార కమిటీ.**

గార్ల, ఫిబ్రవరి 4, నిజం న్యూస్:-సూర్యకిరణాలు మానవుడి ఆరోగ్యంతో భాగమై ఉన్నాయని, 'సూర్య కిరణాలు ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఆరోగ్యన్ని కాపాడు కోవాలని, ప్రతి దినం సూర్య నమస్కారాలు ఆసనాలతో మానవులు ఆరోగ్యా న్ని మెరుగు పరుచుకోవచ్చని టీటీడీ జిల్లా ప్రచార ప్రోగ్రాం అధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండలి సభ్యులు, మాలోత్ రాములు నాయక్, విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాపుసాద్ బీరవెల్లి సంజీవ రెడ్డిలు విద్యార్థులను ఫిబ్రవరి మంగళవారం 4,న విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం, రథసప్తమి సందర్భంగా విశ్వశాంతి విదాలయంలో పిన్సిపాల్ పసుపు లేటి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సూర్యనమస్కారాలు, యోగాసానాలు కార్య క్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి,లు ముఖ అతిధులుగా పాల్గోని ప్రారంభించారు. యోగాసనాలు వేయించి, వాటి ప్రాముఖ్య తను వివరించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గో న్నారు.



## విద్యార్థులలో మనోధైర్యం నింపేందుకు శిబిరాల నిర్వహణ



కొత్తగూడ మండల రిపోర్టర్ ఫిబ్రవరి 4(నిజం న్యూస్ - విద్యార్థులలో మనోధైర్యం నింపేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ సారయ్య అన్నారు.వాయిస్ ఫర్ గర్ల్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక సాంఘిక సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో పది రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సారయ్య మాట్లాడుతూ విద్యార్థులలో మనోధైర్యాన్ని నింపడానికి శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఎంత దోహదపడతాయని అన్నారు. కష్ట తరమైన సమయాలలో విద్యార్థులు సమస్యలను వ్యక్తిగతంగా ఎదుర్కొనేలా మనో ధైర్యాన్ని పెంపొందించేందుకు ఈ శిబిరాలు దోహదపడుతాయని, విద్యార్థులు వారి హక్కులను సంరక్షించుకోవడంలో సమర్థతను పెంచుకోవడానికి ఈ శిబిరాలు ఉపయోగ పడుతాయని అన్నారు.పది రోజుల శిక్షణ శిబిరంలో లింగ సమాన సమాజాన్ని నిర్మించే క్రమంలో విద్యార్థుల యొక్క పాత్రను నేర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహేష్, రాజశేఖర్ మరియు రోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం...

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి, అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4,( నిజం న్యూస్)మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రానున్న శాసనమండలి, (ఎమ్మెల్సీ) పంచాయితీ,ఎంపీటీసీ, ఎన్నికల నిర్వహణ,తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని (482) గ్రామపంచాయతీలు, (4110 ) వార్డుల వారీగా ఓటరు జాబితా సవరణలు అభ్యంతరాలు గ్రామపంచాయతీ, వార్డు పోలింగ్ బూత్ లు, వివిధ అంశాలపై వారితో చర్చించి సలహాలు, సూచనలు తీసుకున్నారు, జిల్లాలోని రెండవ ఓటరు సవరణ జాబితా ఓటరు సవరణలపై ఈరోజు రేపు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి వివరాలను సేకరిస్తామన్నారు, అలాగే జిల్లాలోని (193) ఎంపీటీసీల స్థానాల వివరాల గురించి చర్చించారు, ప్రభుత్వ నిబంధనలు, ఎన్నికల ఆదేశాల మేరకు షెడ్యూలు ప్రకారము జిల్లాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ సమావేశంలో అదనపు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ నాయుడు, భారత రాష్ట్ర సమితి నుండి మారినేని వెంకన్న, సిపిఐ పెరుగు కుమార్, కలెక్టరేట్ సూపర్డెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# బిబిసికి వారబంధి లేకుండా నీటని విడుదల చేయాలి



### -సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

బోనకల్: ఫిబ్రవరి 3. నిజం చెపుతాం:బిబిసి కాలువకు వారబంధి లేకుండా నీటిని విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఐదు మైనర్ కాలువలను సిపిఐ బృందంతో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. వారబంధితో బిబిసి కాలువ నుండి ఆళ్లపాడు, నారాయణపురం, కలకోట, ముష్టికుంట్ల, చిరునోముల మైనర్ కాలువల చివరి భూములలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని అన్నారు. మొక్కజొన్న వంట కంకి సమయంలో నీరు అందకపోవడంతో దిగుబడి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారబంధిలో నీరు విడుదల చేసి, నిలిపివేసి సరికి కనీసం మైనరాకాలువలోకి నీరు రానీ పరిస్థితి నెలకొనందని అన్నారు. గత పంట పత్తిసాగు సమయంలో నీరు అందక పూత, కాయ తగ్గి రైతులకు నష్టంవాటిల్లిందని అన్నారు. మైనర్ కాలువ సమీపంలో ఎక్కువశాతం కౌలురైతులే ఉన్నారని, కౌలు, పెట్టుబడి, ఎరువులు, పురుగుమందుల ధరల పెరిగి ఇప్పటికే అప్పులో ఉన్నారని అన్నారు. పంటలు ఎండితే కౌలు రైతులకు ఆత్మహత్య శరణ్యమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నీరు అందక రైతులు నష్టపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో వచ్చి రైతు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు గుంపుల జయరాజు, కాంగ్రెస్ నాయకులు పారా వెంకటమోహన్రావు, షేక్ దస్తగిరి, టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, రైతులు కాలసాని నాగేశ్వరరావు, పారా శ్రీనివాసరావు, పారా నారాయణరావు, మరీదు రామారావు, అల్లిక శ్రీనివాసరావు, మరీదు ఉపేంద్ర, గాలి రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ టోల్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు ను కలిసిన ఇల్లందు తెలుగుదేశం పార్టీ నాయకులు



ఇల్లందు: ఫిబ్రవరి 4 నిజం చెపుతాం: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి షాద్ నగర్ మాజీ ఏమ్మెల్యే బక్కని నర్సింహులు ను హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇల్లందు నియోజకవర్గం మాజీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు,సీనియర్ నాయకులు కారు నర్సన్న కలిశారు...ఈ సందర్భంగా ఇల్లందు లో తెలుగుదేశం పార్టీ బలంగా ఉంది అని, సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంత చేసినందుకు అభినందించారు అలాగే పార్టీ ని సంస్థ గతంగా నిర్మాణం చేయాలని తెలుగుదేశం పార్టీ నూతనంగా తీసుకొచ్చిన క్లస్టర్ విధానాలపై కార్యకర్తలకు నాయకులకు అవగాహన కల్పించి పార్టీని గ్రామ స్థాయి నుండి పార్టీ క్లస్టర్ వీధి విధానాలను పత్రాన్ని అందించారు నూతన విధానాలతో పార్టీ బలోపేతం చేయాలని వారిని సూచించారు అలాగే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల పక్షాన పనిచేయాలని వారికి సూచించారు పార్టీ కార్యక్రమలను కార్యకర్తల భాగస్వామ్యం చేసి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు తెలిపారుఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన కార్యక్రమలతో పార్టీని మరింత బలోపేతం చేస్తానని నాపై ఉండే నమ్మకాన్ని నిలుపుకుంటున్న వారు ఆశ భవన్ వ్యక్తం చేశారు

# బాలల రక్షణకే బాల రక్షా భవన్. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా,శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నాను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షా భవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయ మండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ మరియు చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి,షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట పెట్రోల్ బంకుల్లో జరిగే మోసాలు అంతా ఇంత కాదయ్యా!. 2...

**- పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయించుకుని వినియోగదారులకు ( 0) నుండి కాకుండా 8 నుండి మీటర్ ఎందుకు స్టార్ట్ అవుతుంది.**

**- దీనివల్ల ఎవరికి లాభం, ఎవరికి నష్టం, ఇది తేల్చాల్సింది ఎవరు?.**

**- పెట్రోల్ బంకులను తనిఖీ చేసే అధికారులు పట్టణంలో ఇంత అవినీతి జరుగుతున్న నిద్రపోతున్నారా?.**

**- లేక పెట్రోల్ బంకుల్లో అవినీతి జరుగుతుందనీ తెలిసి తనిఖీలు చేయకుండా "నిమ్మకు నీరెత్తినట్లు" ఉన్నారా?**

**- పట్టణ0 లోని పెట్రోల్ బంకుల్లో ఇంత బాహటంగా అవినీతి జరుగుతుందని తెలిసి మాకెందుకులే అని మిన్నకున్నా రా?.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, పెనుగొండ రామారావు, జనవరి 04 , (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టడంలో సంబంధించిన అధికారులు విఫలమవుతున్నారు. దీనికి ఉదాహరణగా పట్టణంలో ని ప్రతి పెట్రోల్ బంకుల్లో ( 0) జీరో తో స్టార్ట్ చేసిన తదుపరి వాహనంలో పెట్రోల్ పోసేటప్పుడు మీటరు సరాసరి 8 కి జంప్ కావడం జరుగుతుంది. దీనివల్ల పెట్రోల్ పోయించు కునే వినియోగదారుడు మోసపోవడం జరుగుతుంది. పట్టణంలోని ప్రతి పెట్రోల్ బంకులు ఇదే విధమైన మోసం నిరాటకంగా కొనసాగుతుంది. ఈ విధమైన మాదిరిగా ఇంకా కొన్ని మోసాలని పరిశీలిద్దాం.

### మిషన్ మధ్యలో ఆగకూడదు.....

పెట్రోల్ పూసే వ్యక్తి మిషను తరచుగా నిలిపి వేస్తుంటే మోసం చేస్తున్నట్లు భావించాలి. ఇలా చేయడం వల్ల పెట్రోల్ తక్కువ వస్తుందని నిపుణులు అంటున్నారు. ఇలా అనుమానం వచ్చిన సమయంలో అవసరమైతే పెట్రోల్ పరీక్షించమని బంకు యజమాని లను డిమాండ్ చేయాలి. ఇదే కాకుండా పెట్రోల్ మెషిన్ వేగంగా పనిచేస్తున్న పెట్రోల్ తక్కువ వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

### పాత మిషన్తో జాగ్రత్త.....


ఇంకా కొన్ని ప్రాంతాలలో పాత మిషన్ లనే ఉపయోగిస్తుంటారు. ఇలా పాత మెషిన్ లో ఉన్న బంకుల్లో జాగ్రత్తగా ఉండాలని వీటిలో ఎక్కువ మోసాలు జరుగుతున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### నాజిల్ ను వెంటనే తీయకూడదు....

ఇంకా చాలామంది అటెం డేట్స్ ట్యాంక్ నుండి త్వరగా నాజిల్ను బయటికి తీస్తూ ఉంటారు. ఇలాంటి సమయంలో అనుమానం వ్యక్తం చేయాలి. మిషన్, మీటర్ ఆగిన తర్వాతనే ట్యాంక్ నుండి నాజిలు ను బయటకు తీయాలి. ఒకవేళ మీరు ఐదు లీటర్ల పెట్రోల్ నింపించుకుంటే అప్పుడు అక్కడ ఉన్న కొలతల పరికరాలు ఉపయోగించుకోవాలి. ఇట్లా చేయడం వల్ల నియోగదారుడు మోసపోకుండా ఉంటాడు.

### కల్తీ అని అనుమానం వస్తే.....

కొన్ని బంకుల్లో కొన్నిసార్లు కల్తీ పెట్రోల్ కూడా పోస్తుంటారు. ఒకవేళ పెట్రోల్ కల్తీ అని అనుమానం వస్తే వెంటనే "లిట్మస్ పేపర్" తో పరీక్షించాలి. వినియోగదారుల రక్షణ చట్టం 1986 ప్రకారం పెట్రోల్ బంక్ యజమానులు "లిట్మస్ పేపర్ల"ను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలి. "లిట్మస్ పేపర్" పై కొన్ని చుక్కల పెట్రోల్ పోయాలి. అది పూర్తిగా ఆవిరి అయిన తర్వాత పేపర్ పై ఎలాంటి మరకలు కనిపించకపోతే అది స్వచ్ఛమైన పెట్రోల్ అనుకోవాలి. పైన మరకలు ఉంటే అది కల్తీ పెట్రోల్ అనుకోవాలి.



### పెట్రోల్ బంక్ వాళ్లు మోసాలు చేస్తే ఏం చేయాలి?..

పెట్రోల్ బంకుల్లో జరిగే మోసాలపై కంప్లైంట్ ఇవ్వాలి. అంటే పెట్రోలియం, సహజవాయువుల మంత్రిత్వ శాఖ లేదా సంబంధిత ఆయిల్ కంపెనీల వెబ్ సైట్ లోను సదరు పెట్రోల్ బంకులపై ఫిర్యాదు చేయవచ్చు. ఒకవేళ అలా కాకుంటే పెట్రోల్ బంకుల్లో ఉండే కంప్లైంట్ బుక్కుల్లో తమ ఫిర్యాదులను రిజిస్టర్ చేయవచ్చు అని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి పెట్రోల్ బంకుల్లోనూ ఒక కంప్లైంట్ రిజిస్టర్ బుక్కును అందుబాటులో ఉంచుతుంది. వినియోగదారులారా! ఏమాత్రం అనుమానం కలిగిన కంప్లైంట్ బుక్కుల్లో మీ ఫిర్యాదును రిజిస్టర్ చేస్తే కొంతలో కొంతైనా పెట్రోల్ మోసాన్ని ఆపగలిగిన వారమవుతాం.

# ఇంజనీరింగ్ కాలేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినిల అవస్థలు**

**- ప్రయోగశాల లేక సాగని ప్రాక్టికల్స్**

**- 3 రోజులకొకసారి సానాలు ఆపరిశు భ్రంగా గదులు.... వాష్ రూంలు**

**- అరకుర వసతులు .... అనేక సమస్యలు**

**- మహిళా వార్డెన్ లేక ఇబ్బందులు**

**- తక్షణమే ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా వార్డెన్ నియమించాలి.**

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**







మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 4 ( నిజం న్యూస్)భవిష్యత్తు మీద ఎంతో ఆశతో ఉన్న చదువులు చదవాలని ఊరుగాని ఊరు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థినిలు ఎంతో అవస్థ పడుతున్నారు. మహబూబాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో అరకొర వసతులు అనేక సమస్యలతో విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో గదులు లేక ఆపరిశుభ్రంగా ఉన్న గదులు వాష్ రూంలలో దుర్గంధం భరించలేక త్రాగడానికి, స్నానాలకు నీళ్లు లేక అవస్తులు పడుతున్నారని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానిలో గత రెండు సంవత్సరాల క్రితం జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో ఐటీడీఏ కు చెందిన భవనంలో తరగతులు హాస్టల్ నిర్వహిస్తున్నారు. మొదటి రెండో సంవత్సరం కలిపి సుమారు 200 మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. వందల మందికి పైగా ఉన్న విద్యార్థినిలకు అద్దె భవనంలో హాస్టల్ వసతి కల్పించారు హాస్టల్లో కనిస్తా సౌకర్యాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హాస్టల్లో గత అనేక రోజులుగా నీళ్లు సరిగా రావడం లేదు. హాస్టల్ కు ప్రత్యేక బోరు బావి గాని లేకపోవడంతో మిషన్ భగీరథ నీటిని ఉపయోగించవలసిన దుర్మార్గమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మిషన్ భగీరథ కుళాయిల నీళ్లు రెండు రోజులకు ఒకసారి రావడంతో నీళ్లు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బాలికల స్నానానికి హాస్టల్ బయట ఉన్న బోరింగ్ వద్దకు బకెట్లతో వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపరించింది అని అన్నారు. దీంతోపాటు రాత్రి కూడా త్రాగడానికి నీళ్లు కూడా సరిగా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాష్ రూమ్ లో నీళ్లు సరిపోక దుర్గంధం వెదజల్లుతుంది. హాస్టల్ గదులను వాష్ రూంలను వారానికొక్కసారి కూడా శుభ్రం చేయడం లేదని తెలిపారు. ఫ్యాన్లు సరిగా లేవని, అంతేగాక హాస్టల్ విద్యార్థులకు మెస్ లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. మెస్ లో ఉదయం అల్పాహారం సరిగా పెట్టడం లేదు చివరిగా వచ్చిన వారికి అల్పాహారం సరిపోవడం లేదని అన్నారు. మెస్ లో కేవలం ఒక కూర సాంబార్ పెరుగు మాత్రమే ఇస్తున్నారు. ఫ్రై కూరగాయలు స్నాక్స్ పండ్లు ఇవ్వడం లేదు. విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాల లేకపోవడంతో ల్యాబ్ సౌకర్యం లేకపోవడంతో ప్రాక్టీకల్స్ చేయడం లేదని తెలిపారు. కేవలం థియరీ తరగతులు మాత్రమే నిర్వహిస్తున్నారు. ప్రాక్టికల్స్ తరగతులు నిర్వహించడం లేదు. దీంతో విద్యార్థులలో బయాందోళన నెలకొంది. కళాశాలలో ఒక్కొక్క సంవత్సరంలో నాలుగు గ్రూపులు నిర్వహిస్తున్నారు. కళాశాలలో సిఎస్ఈ, ఈఈఈ , ఈసీఈ, సిఎస్ సిబి నాలుగు కోర్స్ లు నిర్వహిస్తున్నారు. హాస్టల్ రూమ్ లో సరిపోను లేకపోవడంతో ఒక్కొక్క రూమ్లో పదిమంది నుంచి 15 మంది బాలికలను కేటాయిస్తున్నారు. బాలికల సౌకర్యాలు చూసుకోవడానికి మహిళా వార్డెన్ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం హాస్టల్లో ఏఎన్ఎం సౌకర్యం కూడా లేదని తెలిపారు. ఈ ఏడాది హాస్టల్ను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావులు సందర్శించి పరిశీలించారు. మీకు సమస్యలు ఉన్న చెప్పండి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు కానీ హాస్టల్ సమస్యలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ప్రిన్సిపాల్ కు విన్నవించినప్పటికీ చూద్దాం అంటున్నారే తప్ప పూర్తిస్థాయిలో సమస్యలకు పరిష్కారం అయ్యేటట్టు చూడట్లేదు. ఊరికి దూరంగా మనుషుల సంచారం లేకుండా ఉన్న హాస్టల్కు సెక్యూరిటీ కల్పించాలని నీటి సమస్యలు పరిష్కరించాలని ప్రయోగశాల రూపొందించాలని మహిళా వార్డెన్ ను నియమించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ డిమాండ్ చేశారు.





# డిజిటల్ పంట సర్వే చేపట్టడం ద్వారా పంట లెక్కలు ఖచ్చితం

బోనకల్, ఫిబ్రవరి 3. నిజం చెపుతాం: మండల పరిధిలోని బోనకల్ రైతు వేదిక నందు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య , మండల వ్యవసాయ అధికారి , వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో డిఏఓ ప్రస్తుతం యాసంగి లో జరుగుతున్నటువంటి డిజిటల్ క్రాప్ సర్వే గురించి దిశా నిర్దేశం చేశారుక్షేత్ర స్థాయిలో నిర్వహించే డిజిటల్ పంట సర్వేని పారదర్శకంగా నిర్వహించాలని, అలాగే సర్వే నిర్వహిస్తున్నపుడు ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు.డిజిటల్ పంట సర్వే చేపట్టడం ద్వారా పంట లెక్కలు ఖచ్చితత్వం, ఎరువుల సరఫరా,కొనుగోళ్లు, మార్కెటింగ్ వంటి ముందస్తు ప్రణాళికలు కొరకు ఉపయోగపడుతుంది.ఆదే విధంగా పీఎం కిసాన్ పథకంకి సంబంధించి ఈ–కెవైసి, ఆధార్ సీడింగ్ ఫీసికల్ వేరిఫికేషన్ పెండింగ్ రైతుల వివరాలు ఆన్లైన్ త్వరితగతిన పూర్తి చేయాలి అని చెప్పారు.రైతు భీమా లబ్ధిదారులకు సంబంధించిన వివరాలను త్వరగా సేకరించి ఆన్లైన్ లో నమోదు చేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్, నాగినేని నాగసాయి పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీలు సహకరించాలి



భద్రాద్రి కొత్తగూడెం (నిజం చెబుతాం) :భద్రాచలం మరియు సారపాక గ్రామపంచాయతీల లో ఓటరు జాబితా వివిధ దశల తయారీ, ప్రచురణ మరియు అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం మరియు సారపాక గ్రామపంచాయతీలో ఓటరు జాబితా తయారు చేయడం, ప్రచురణ మరియు అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 7వ తేదీ వరకు పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41 వేల ఎనిమిది మంది ఓటర్లు మరియు సారపాక లో 19044 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏదైనా తప్పులు లేదా మార్పులు ఉన్నట్లయితే లికిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు ఆరవ తేదీ సాయంత్రంలోగా అందజేయాలని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ మరియు సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సభ్యులకు సమైక్య సమావేశం.. ఏ పి యమ్




బోనకల్, ఫిబ్రవరి 3. నిజం చెపుతాం: మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో లక్ష్మీపురం సెక్టార్ పరిధిలో గల తుటికుంట్ల, గోవిందపురం, గార్లపాడు, రామాపురం, రాపల్లి, గ్రామాల వి ఏ ఓ లు, వివో లు, తో ఏ పీ ఎం కట్ట సురేంద్రబాబు, సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో స్వయం సహాయక సంఘాల సభ్యత్వాల గురించి, వాటా ధనాల వసూళ్లపై, పొదుపులు పై అవగాహన, సమీక్ష నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిసి శ్రీనివాసు, వి ఏ ఓ లు, వి వో లు , ఇందిరా డైరీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు

## వైద్య ఖర్చులకు సహాయం అందించిన జనం కోసం మనం

**- స్వచ్ఛంద సంస్థ పౌండర్ గూడూరు కృష్ణారెడ్డి**
**- సభ్యులు కొండా మురళీ,పునాటి పాపయ్య, వారా రామారావు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ...మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన కారం సీతారాములు 40 సంవత్సరాలు ప్రమాదవశాత్తు కరెంటు పోలు పైనుంచి పడి తీవ్ర గాయాలయ్యి మంచానికి పరిమితమై ఏ పని చేసుకోలేని పరిస్థితుల్లో వైద్య ఖర్చులకి ఇబ్బంది పడుతున్నారని తెలిసి స్పందించిన మణుగూరు పట్టణానికి చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ 15 వేలు నగదు,50 కేజీలు బియ్యం,నిత్యావసర సరుకులు సహాయం గా అందించారు ఈ కార్యక్రమంలో సంస్థ పౌండర్ గూడూరు కృష్ణారెడ్డి సభ్యులు కొండా మురళీ,పునాటి పాపయ్య, వారా రామారావు పాల్గున్నారు

## పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

**- ప్రభుత్వ ఖజానాకు గండి**



కేశంపేట ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూ ఉన్నాయి, ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరికీ ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం ఖజానాకు గండి, దీనివలన ప్రభుత్వం ప్రతి నెల విద్యుత్ చార్జీ అదనంగా చెల్లించడం జరుగుతుంది, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రాత్రి సమయంలో మాత్రమే వీధి దీపాలు వెలిగే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా రాగం వారి మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం, నూతన గృహ ప్రవేశం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 04 ( నిజం చెపుతాం ) : – రాగం పుణ్యదంపతుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వరుసగా బృహత్తర భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. గంగ తెప్పోత్సవం, మరుసటి రోజు మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం, ఫిబ్రవరి మూడవ తేదీన నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి కార్పోరేటర రాగం నాగేందర్ యాదవ్, మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ శ్రీమతి రాగం సుజాత యాదవ్ నల్లగండ్ల లోని కింగ్స్టన్ వెస్ట్ విల్లా–224 లో గృహ ప్రవేశం సందర్భంగా మూడు రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజైన ఫిబ్రవరి ఒకటవ రోజు సాయంత్రం నాలుగు గంటలకు గంగ తెప్పోత్సవ కార్యక్రమం కన్నుల పండుగా సాగింది. నూతన గృహ ప్రవేశం సందర్భంగా గంగ తెప్పోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నుల పండగా జరుపుకున్నారు. యాదవుల ఆరాధ్య దైవమైన మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఫిబ్రవరి రెండవ తేదీన రాగం దంపతులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఫిబ్రవరి మూడవ తేదీన నూతన గృహ ప్రవేశం కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల మధ్య కోలాహం మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాలకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, తదితర డివిజన్ల కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.





# సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున ఉచితంగా ప్రజాపాలన దరఖాస్తుల పంపిణీ

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ హఫీజ్ పేట్ ఫిబ్రవరి 4( నిజం చెపుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ హఫీజ్ పేట్ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో శేర్లింగంపల్లి ట్రెజరర్ మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రజా పాలన దరఖాస్తులు పంపిణీ చేశారు ఇందిరమ్మ ఇల్లు సర్వేలో పేర్లు రానివారు మరలా ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది అలాంటివారు మరల ప్రజ పాలన దరఖాస్తు నింపి ప్రభుత్వ జిహెచ్ఎంసి వార్డు కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా గౌస్ ఉద్దీన్ పేర్కొన్నారు, ప్రజా సేవ కోసం తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని, ఈరోజు దాదాపుగా 500 మందికి ఉచితంగా నింపి దరఖాస్తు ఫారములు ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో



మహమ్మద్ ఫాహీమ్ ఉద్దీన్, జానయ్య, సయ్యద్ నవాజ్ అలీ




తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ లో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 4 ప్రజలు అందరూ బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ పండుగ చేసుకుంటూ ఉంటే ఇది చూసి కాంగ్రెస్ పార్టీకి కడుపు ఉబ్బిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ బిజెపి సీనియర్ నాయకులు అందే బాబయ్య విమర్శించారు. మంగళవారం షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన అందే బాబయ్య రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సామాన్యులకు పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ బడ్జెట్ ప్లాన్ చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కళ్ళు మండుతున్నాయని, కడుపు ఉబ్బిపోతుందని ఎద్దేవా చేశారు. రైతాంగానికి సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేసే బడ్జెట్ చూసి ఈర్ష చెందుతున్నారని అన్నారు. ఎంతోమంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న రైతులకు సామాన్య ప్రజలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరడం లేదా అని అందె బాబయ్య ప్రశ్నించారు. 2014 నుండి ఇప్పటివరకు ప్రధాని మోడీ పాలన చూసి సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసిన బడ్జెట్ ఇదని అన్నారు. పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ మాట్లాడుతూ.. 2014 ముందు దేశం ఎన్నో అప్పుల్లో కూరుకుపోయిందని ప్రధాని మోడీ వచ్చాక వరుసగా మూడు దఫాలుగా అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇది చూసి ఓర్వలేక కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారని అన్నారు. బిజెపి యువ నాయకులు వంశీకృష్ణ మాట్లాడుతూ..సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

# సీఐల బదిలీలలో అంతర్యం ఏమిటి?

మాడ్గుల ఫిబ్రవరి 04(నిజం చెపుతాం):సీఐల బదిలీలలో అంతర్యం ఏమిటని మాడ్గుల మండలంలోని సాధారణ ప్రజలు చర్చించుకుంటున్నారు. గత డిసెంబర్ నెల నుండి ఈ యేడాది ఫిబ్రవరి వరకు మాడ్గుల పోలీస్ స్టేషన్ లో ఐదు మంది సిఐల బదిలీలలో మతలబ్ ఏమిటని అంతు చిక్కకా సామాన్య ప్రజలు తలలు పట్టుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. గత యేడాది నవంబర్ జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు మాడ్గుల పోలీస్ స్టేషన్ లొ విధులు నిర్వహిస్తున్న కృష్ణమోహన్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో రాజశేఖర్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో రాజశేఖర్ గౌడ్ బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో విష్ణువర్ధన్ రెడ్డిని నియమించారు. విష్ణువర్ధన్ రెడ్డి దాదాపు నాలుగు నెలలు విధులు నిర్వహించగానే ఆయనను అకస్మాత్తుగా బదిలీ చేసి ఆయన స్థానంలో పల్స నాగరాజు గౌడ్ ను నియమించారు. ఆయన దాదాపు 2 నెలలు విధులు నిర్వహించగానే ఆయనను బదిలీ చేసి ఆయన స్థానంలో జగదీష్ ను నియమించారు. జగదీష్ దాదాపు 6 నెలలు విధులు నిర్వహించగానే ఇబ్రహీంపట్నం బదిలీ చేస్తూ ఆయన స్థానంలో గత రెండు రోజుల క్రితం వేణుగోపాల్ రావు ను నియమిస్తూ రాచకొండ కమిషనరేట్ నుండి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల వెనుక అధికార ప్రతిపక్ష నాయకుల ప్రమేయం ఉన్నట? ఆ అధికారులకు నచ్చక బదిలీ చేయించుకున్నారా? పోలీస్ ఉన్నత అధికారులకు నచ్చక ఆ అధికారులను బదిలీ చేశారా? అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల ఒత్తిడికి తలకి బదిలీ చేయించుకున్నారా?అని మండల ప్రజలు పలు రకాలుగా చర్చించుకోవడం కోసమెరుపు. ప్రస్తుతం సీఐ గా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాలరావు దీర్ఘకాలికంగా కొనసాగేనా అని మండల ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నట్టు విశ్వాసనీయ సమాచారం.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇండ్లు వస్తాయి

**- ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మహమ్మద్ బషీరుద్దీన్**

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ ఫిబ్రవరి 4 ( నిజం చెప్పుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దా ఈరోజు ఉచితంగా ప్రజా పాలన దరఖాస్తులు ఫీల్ చేసి ప్రజలకు ఇవ్వడం జరిగింది, బషీరుద్దీన్ మాట్లాడుతూ ఇంతకుముందు కూడా ప్రజా పాలన దరఖాస్తులు ప్రజలకు ఉచితంగా ఫీల్ చేసి ఇవ్వడం జరిగింది అని గుర్తు చేశారు ఈరోజు మళ్లీ ఎవరికైతే ఆన్లైన్ లో పేరు రాలేదో మరియు కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు కొండాపూర్ వార్డు కార్యాలయం వద్దకు వెళ్లి ప్రజా పాలన దరఖాస్తులు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు, ప్రజా పాలన దరఖాస్తు చేసుకొని అధికారి మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే చేసుకొని ఫోటో తీసుకుంటే సర్వే ప్రక్రియ ముగిసినట్లే అని అట్టివారు



మరల వార్డ్ ఆఫీస్ వెళ్లే అవసరం లేదు అని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు వస్తాయని పేర్కొన్నారు ఈరోజు దాదాపు 300 మందికి ఉచితంగా ప్రజా



పాలన దరఖాస్తులు ఫీల్ చేసి ఇవ్వడం జరిగిందనేసి తెలిపారు ఈ కార్యక్రమంలో సయ్య సిరాజ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహమ్మద్ జావేద్, మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అక్తర్ మేడం, తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల ఆరోగ్య భద్రత ముఖ్యమంత్రి సహాయనిధి



మాడ్గుల ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం): నిరుపేదల ఆరోగ్య భద్రత ముఖ్యమంత్రి సహాయనిధి అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట సువర్ణ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా మంజూరైన 29500/ రూపాయల ఆర్థిక సహాయం చెక్కును మంగళవారం బాధితునికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు అనారోగ్యాల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆరోగ్య భద్రత గా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి వెంకటరెడ్డి, బోదాసు వెంకటేష్,కట్ట జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొగర్రాయి గ్రామంలో వసంత పంచమి సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం...

## - అంగన్వాడి నాలుగో సెంటర్ అంగన్వాడి టీచర్ పత్తిపాటి సునీత

కోదాడ రూరల్ న్యూస్, ఫిబ్రవరి 04( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో అంగన్వాడీ 4వ సెంటర్లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వసంత పంచమి చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టిన రోజు సందర్భంగా తొగర్రాయి గ్రామంలో అంగన్వాడి కేంద్రం 4 వ టీచర్ పత్తిపాటి సునీత ఆధ్వర్యంలో చిరంజీవులు బాలబోయిన తనుష్ తల్లిదండ్రులు శ్రీను జ్యోతి. జిల్లెల్ల చైతన్య శ్రీ హర్షన్ తల్లిదండ్రులు అశోక్, శ్వేత. దండిగాని అశ్వంత్ తల్లిదండ్రులు నాగరాజు, నాగమణి. ఈ కార్యక్రమంలో తల్లులు, వారి పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,అత్తలు ఈ కార్యక్రమానికి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో





అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్ పత్తిపాటి సునీత, ఆయా కొండపల్లి బొందమ్మ వాళ్ల చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# మాఘ మాసం రథ సప్తమి పర్వదిన మహోత్సవము

కోదాడ రూరల్ న్యూస్ చిలుకూరు, ఫిబ్రవరి 04 ( నిజం చెపుతాం ) మాఘమాసం, 4 వ తేదీ, సప్తమి తిథి, మొదటి మంగళవారం, రథసప్తమి పర్వదినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం మన చిలుకూరు కాల్వొడ్డు శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం తో సకల శుభాలు కలగాలని కోరుకుంటూ,ఉదయం ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు, నిర్వహించారు .మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.. ఇట్టి అన్నప్రసాదాన్ని దాతలు సహకారం తో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు.వెంకటేశ్వర్లు, వారి తల్లి పున్నమ్మ, అక్క రోజా భవాని, మరియు పొందూరు.వెంగళరావు కవిత దంపతులు, వీరారెడ్డి, పెంటయ్య, కోదాడ వాస్తవ్యులు శ్రీ ఎర్నేని.వెంకటరత్నం బాబు గారు అన్నదానం కొరకు సహకారం అందించారు. ఆలయం అర్చకులు వారికి స్వామి వారి దివ్య ఆశీస్సులు తో, శేష వస్త్రం తో సన్మానం చేశారు. జగ్గయ్యపేట వాస్తవ్యులు శ్రీ మనోహర్, వారి తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం కమిటీ సభ్యులు లక్ష్మయ్య, చంద్రయ్య సమ్మిరెడ్డి వీరభద్రం శ్రీనివాసరావు లక్ష్మీ, రోజా భవాని, మంగమ్మ సుజాత పద్మ, తదితరులు పాల్గొన్నారు.









# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు కొండంత అండ

## - ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి..



మాడ్గుల ఫిబ్రవరి 04 (నిజం చెపుతాం): నిరుపేదల ఆరోగ్య భద్రత ముఖ్యమంత్రి సహాయనిధి అని ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోల్ శ్రీనివాసరెడ్డి అన్నారు.మాడ్గుల మండలంలోని అందుగుల గ్రామానికి చెందిన కొప్పుల లక్ష్మణ్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోల్ శ్రీనివాసరెడ్డి సహకారంతో మంజూరైన 31500/ రూపాయల ఆర్థిక సహాయం చెక్కును మంగళవారం బాధితునికి ఆయన చేతుల మీదుగా అందజేసినట్టు బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిత్తాపురం నిరంజన్ చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు అనారోగ్యాల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆరోగ్య భద్రత గా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు చిత్తాపురం అనిల్, నాయకులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 4 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో రథసప్తమి మంగళవారం సందర్భంగా వాహన పూజలు అధికంగా నిర్వహించారు దేవాలయ పరివారంతా భక్తుల కోలాహల నడుమ శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి అరటి పండ్లను పులిహోర ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో అలహరి నరసింహాచార్యులు మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు ,ఈవో టీవి చలపతి గురునాథం కామిశెట్టి సీతారావమ్మ, జగన్నాథం నాగరాజు భక్తులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 4 నిజం చెపుతాం న్యూస్ మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయకు ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కోరారు. ఎండిఓఆఫీస్ ఆవరణలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్ల కు మరియు ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు గల పిల్లలు పోషక ఆహార లోపం మరియు రక్తహీనతతో మందకోడిగా ఉంటారని కావున 1నుంచి 19సంవత్సరాల వయసు వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను మింగించను నట్లు తెలియ చేశారు. ఈనెల 10వ తేదీ న అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు కళాశాలలో మింగించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసి హెచ్ ఓపద్మ, పీహెచ్ఎన్ఓనూర్జహాన్ బేగం, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, వైద్య సిబ్బంది అంగన్వాడి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వయంభు శివాలయంలో మూడో వార్షికోత్సవ వేడుకలు



మాడ్గుల జనవరి 04( నిజం చెపుతాం):మాడ్గుల మండల పరిధిలోని పెద్ద మాడ్గుల గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శివాలయంలోని స్వామివారి మూడవ వార్షికోత్సవ వేడుకలు సోమవారం వేద పండితుల మంత్రోచ్ఛారణాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం శివలింగం, నందీశ్వర,విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యం,నాగదేవత సమేత బృహత్ నంది ద్వజ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆలయాన్ని పూలమాలలు మామిడాకుల తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి దంపతులు,టీపీసీసీ కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి,సూదిని లక్ష్మారెడ్డి,అన్నదాన దాత కళ్ళు స్రవంతి సర్వారెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కళ్ళు భూపాల్ రెడ్డి,ముత్యపు రెడ్డి,తిరుపతి రెడ్డి,జగత్ రెడ్డి, మాజీ ఎంపీపీ జంగయ్య, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్,ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వామి బిక్కయ్య, రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, శరత్ రెడ్డి,మస్నా విష్ణు,ఎమ్మె శ్రీనివాస్ కురుమ,శ్రవణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ విజయ్ వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# బూరుగడ్డదేవాలయంలో శ్రీఆంజనేయ స్వామి కి అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 4 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడుశ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును జరిగినది,లిఈ కార్యక్రమానికి సహకరించినవారు ఉప్పతల ఉదయశ్రీమంచాల శ్రీధర్ ధర్మపత్ని కవితా దంపతులు, చెవుగాని రాములు గౌడ్ ధర్మపత్ని తిరుపతమ్మ దంపతులు,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా, బెల్లంకొండ శ్రీనివాస్, తండు ప్రసాద్, నరేష్, వీరస్వామి, నిఖిలేశ్వర్, ఉమేష్ చంద్ర, లీలావతి. నాగస్వరూప, కవిత. కళావతి. ప్రవళిక. పద్మ. స్వప్న.ఆలయ సిబ్బంది,లి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాలువేలం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 4 నిజం చెపుతాం న్యూస్ హుజుర్ నగర్ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసు లలో సీజ్ చేయబడిన 36 వాహనాలకు హుజుర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ నందు జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీ ఆర్.లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించబడిందిఇట్టి వాహనాల వేలం లో ప్రభుత్వం నిర్ణయించిన ధర 2.51 లక్షలు ఉండగా జిఎస్టితో కలుపుకుని 7.44 లక్షలు గవర్నమెంట్ కి చలానా రూపంలో రావడం జరిగింది.309శాతం ఆదాయ వృద్ధి రావడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేక...

హుజూర్ నగర్ ఫిబ్రవరి 4 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోపట్టణ అధ్యక్షులు అంబళ్ళ నరేష్ గౌడ్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో బడుగు బలహీన వర్గాలకి సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకంలి కార్యక్రమం చేయడం జరిగింది. తదనంతరం వారు మాట్లాడుతూ సకలజనుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ కి కృతజ్ఞతగా హుజుర్ నగర్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం చేయడం జరిగింది, ఈ బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయి రాష్ట్రంలో ఇచ్చిన హామీలకు పద్దుల లెక్క తెలియకనే నేటికీ 14 నెలలైనా ఎటువంటి సంక్షేమ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయలేని వారు దేశ బడ్జెట్ గురించి మాట్లాడటం నిజంగా అతిశయోక్తిగా హాస్యాస్పదంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో హుజుర్ నగర్ రూరల్ అధ్యక్షులు గంగసాని నారపరెడ్డి, మట్టంపల్లి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకట శివ, జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, కొండా హరీష్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఇంటి రవి, గుండా గోపి, వల్లపదాసు గోపి,బత్తుల ఉపేందర్,పురాణం గోపి, ముత్తుత్తి యుగేందర్,జెనిగల శ్రీనివాస్,తుంగం వీరయ్య, తుల్స్య నాయక్,సైదా నాయక్, గంగినేని రామకృష్ణ,రావిశెట్టి లలితమ్మ, చిట్టిపోతుల భద్రమ్మ, గోధూరి



బ్రహ్మచారి,నాగు నాయక్, మందా శ్రీకాంత్, పి. ప్రభాకర్, మామిడి సుధీర్, శౌరి గౌడ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ సన్మాన సమావేశం ఎవరి ప్రయోజనాల కోసం

## - తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాదిగ

తుంగతుర్తి ఫిబ్రవరి 4 నిజం చెపుతాంమోత్కూర్ కాంగ్రెస్ పార్టీ సన్మాన సమావేశం ఎవరి ప్రయోజనాలు కోసం దొంగ చాటుగా ఏర్పాటు చేయడం జరిగిందని.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉందని తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాదిగ విమర్శించారు. మంగళవారం ఆయన రావులపల్లి గ్రామంలో మాట్లాడుతూ అగ్రవర్ణనాయకుల మెప్పుకోసం .వారి కను సన్నుల్లో ఊడిగం చేసే కొద్దిమంది చిన్న నాయకులు ఇంకా ఎంతకాలం ఈ ఊడిగం చేద్దాం అని ఎద్దేవా చేశారు..మాదిగల టికెట్ కోసం పోరాటం అని ఒకడు ఇసుక రవాణా చేసి కోట్లు సంపాదించుకోవాలి అని ఈంకోడు .అగ్రవర్ణాల మెప్పుకోసం ఇంకోడు .ఈ విధంగా చిల్లర రాజకీయాలు చేస్తూ 52,000 ఓట్ల మెజార్టీతోగెలిపించామని సంకలు గుద్దుకొని చివరికి కాంగ్రెస్ పార్టీనీ నేతలూ ఎటు వైపు తీసుకెళ్లననే ఆలోచన విధానంతో ఈ దొంగ సమావేశాలు ఏర్పాటు చేయడం తాము ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మిమ్మల్ని స్థానిక శాసనసభ్యులుమందుల సామేలు ఏనాడైనా ఒక్క మాటతులనాడినాడ . మిమ్మల్ని వద్దంటే దూరంగా ఉంటున్నారా.గతంలో ఈ ప్రాంతాన్ని పాలించిన శాసనసభ్యులుఈ ప్రాంతానికి వెలుగాపెట్టింది ఏమిటి అని ప్రశ్నించారు..ఈరోజు ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నిక కాబడిన శాసనసభ్యులు దళిత బిడ్డ మందుల సామేల్ నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ 1300 కోట్లతో ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేస్తే.ఆయన చేసినదితప్పు అని అన్నారు. అభివృద్ధి పనులు చేసినందుకు ప్రజాస్వామ్యబద్ధంగా కార్యకర్తలు తిరగబడుతున్నారా. ఏం మాట్లాడుతున్నారో అర్థం అవుతుందా. వ్యవస్థలో ఒక్కరిద్దరి ప్రయోజనాల కోసం ఎవరిని ఎవరినో తీసుకువచ్చి ఈ దొంగ మీటింగులు పెట్టినంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ విలువలు పెరుగుతాయా మందుల సామేల్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి వారిని వారి కుటుంబ సభ్యులను బదనాం చేయడానికి చేస్తున్న ఒక కుట్రాలుగా కాంగ్రెస్ శ్రేణులు నిశ్చితంగా గమనిస్తున్నారు. ఇప్పటికైనా అవన్నీ బందు పెట్టండి .పెట్టి రండి కలిసి మాట్లాడుకుని కాంగ్రెస్ పార్టీని కాపాడుకుందాం . రాబోయే స్థానిక సంస్థల



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎన్నుకొని, ఐకమత్యంతో పనిచేసి గెలిపించుకుందామని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్ మండల నాయకులు మంగళపల్లి నాగరాజు సీనియర్ నాయకులు మండల పార్టీ బొంకూర్ నాగయ్య అందే పరశు రాం వేణు జనార్ధన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు గ్రామం లో ఉచిత పశు వైద్య శిబిరం



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి పిబ్రవరి 04(నిజం చెపుతాం )
నాగల్ గిద్ద మండలం లోని గూడూరు గ్రామం లో మంగళవారం నాడున జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా గ్రామంలోని పునరుత్పత్తి యోగ్యమైన పశువుకు మండల పశువైద్యాధికారి డాక్టర్ రహీమ్ పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. మరియు పాడి పశువుల పోషణ. దూడల పెంపకం గురుంచి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా గ్రామంలో 18 పశువులకు గర్భస్త పరీక్షలు. 26 పశువులకు సాధారణ చికిత్సలు. 3 పశువులకు ఘర్భదారణ టీకాలు. 34 దూడలకు నట్టలనివారణ మందులు. వేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రహీమ్. జె వి ఓ విజయ్ కుమార్. వి ఏ రమేష్. గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి. గోపాల మిత్రలు సంతోష్. శివరాజ్. నాగ్ గొండ. ఓస్ లు సంగప్ప. గోకుల్.మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు

# మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 (నిజం చెబుతాం)మంగళవారం కాప్రా డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో నేతాజీ నగర్ చౌరస్తా లో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలసీతారమన్ మధ్యతరగతి దిగువ తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ 12 లక్షలు వరకు ఆదాయపు పన్ను మినహాయింపును అభినందిస్తూ మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సెల్ మెంబర్ ఏ .వినోద్ , డివిజన్ అధ్యక్షులు ఎం .శాంతికిరణ్ సీనియర్ నాయకులు సకీలం రాజు నాగరాజు గుప్త,ఎస్.మహేందర్ రెడ్డి దేశాయ్,దుర్గ,రవిసితరం,లింగారి హరీష్,నిత్యానంద్ ,వై .పి . శ్రీనివాస్, సోమేశ్వర, వంశారాజ్ రాజు, ఎస్. నవీన్,ధరమేష్ , నరేష్ , సుదేశ్ నాయకులు పాల్గొనారు.

# ఈటెల రాజేందర్ పై అసత్యాలు నమ్మద్దు ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 (నిజం చెబుతాం) మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రజలకోసం అన్ని సమస్యల పై నిరంతరం పోరాటాలు చేస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పై చేస్తున్న కుతంత్ర రాజకీయ ప్రచారాలు చేస్తున్న వారికి హెచ్చరికలు జారీ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి కుట్రలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# ఆగని అక్రమ ఇసుక రవాణా



కోటగిరి ఫిబ్రవరి 4, (నిజం చెపుతాం ): నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం మంజీర పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను పోలీసులు పట్టుకున్నారు. సోమవారం అర్ధరాత్రి పోతంగల్ రెండవ బ్రిడ్జి వద్ద మూడు ట్రాక్టర్ లలో ఇసుకను తరలిస్తుండగా కోటగిరి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ హెచ్ ఓ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించిన ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను సీజ్ చేసి కోటగిరి పోలీస్ స్టేషన్ తరలించారు, ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్ట పరమైనా చేరియాలు తప్పవు అని సూచించారు

# దేశ ఉజ్వల భవిష్యత్ కు దిక్సూచి కేంద్ర బడ్జెట్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4( నిజం చెబుతాం)ఫిబ్రవరి నెల 1 వ తేదీన ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పై హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఘట్కేసర్ లో మండల మున్సిపల్ అధ్యక్షులు బస్వరాజు గౌడ్,మహిపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులతో కలిసి మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒకవైపు సంస్కరణలు మరొకవైపు సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంఇంకొకవైపు వేతన జీవుల టాక్స్ వెతలను దూరం చేసే విధంగా 12.75 లక్షల వరకు పన్ను రాయితీలను కల్పించడం ద్వారా దేశ ప్రగతి,భవిష్యత్ ను కొత్త పుంతలు తొక్కించే బడ్జెట్ గా దీన్ని ఆయన అభివర్ణించారు..కానీ రాష్ట్రంలో కళ్ళుండి చూడలేని,అవినీతి కూపల్లో కూరుకుపోయిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ పై సన్నాయి నొక్కడం వారి అల్పబుద్ధికి నిదర్శనంకేంద్ర ప్రభుత్వ నిధులు సహకారంతోనే రాష్ట్రంలో జరిగే అభివృద్ధి సంక్షేమం నడుస్తున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.

# రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి హాజరైన మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 (నిజం చెబుతాం)ఉప్పల్ న్యూ భరత్ నగర్ లో చంద్రశేఖర్ రెడ్డి అద్వర్యం లో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ కల్యాణానికి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.మంగళవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో సల్ల ప్రభాకర్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి ,కాలనీ సభ్యులు పాల్గొన్నారు

# బిజెపి ఓబిసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ను కలిసిన ఐ హెచ్ ఆర్ ఓ పంజాల శ్రావణ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 (నిజం చెబుతాం) బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు బిజెపి జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ గారిని, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ గారిని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రధాన .కార్యదర్శి పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్. బాధ్యతలు తీసుకున్నాక మర్యాదగా కలిసి పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి

# నులి పురుగుల నివారణకు కృషి చేయాలి. జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 ( నిజం న్యూస్) నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో ఒకటి నుండి 19 సంవత్సరాలు వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా జిల్లాలోని వివిధ శాఖల అధికారులందరూ కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని 1,57,650 మంది పిల్లలందరికీ ఆల్బెండజోళ్ళు మాత్రలు వేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రమే రెండు చెంచాల మధ్య పొడి చేసి శుభ్రమైన నీతితో కలిపి త్రాగించాలని,రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు మాత్రలు రెండు చెంచాలు మధ్య తాగించాలని, మూడు నుండి 19 సంవత్సరాల వారికి మాత్రను చప్పరించి నమిలి మింగాలని తెలిపారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి దుష్ప్రభావం జరగదని ఆమె తెలిపారు. పిల్లలు శుభ్రంగా చేతులు కడుక్కోవాలని గోళ్లను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, డాక్టర్ జయ చంద్రమోహన్, డాక్టర్ రాఘవేందర్, మల్లికార్జున్, ఐఎంఏ ప్రెసిడెంట్ గోవిందరాజు, అంజయ్య, జయ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ భాస్కర్ రెడ్డిని సన్మానించిన కాలనీ సంక్షేమ సంఘం నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 4 (నిజం చెబుతాం)కుషాయిగూడ పోలీస్ స్టేషన్ కు నూతనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సి ఐ గా భాధ్యతలు చేపట్టిన యల్ . భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపిన కుషాయిగూడ సంక్షేమ సంఘం సభ్యులు.కుషాయిగూడ సంక్షేమ సంఘం సభ్యులతో సి ఐ భాస్కర్ రెడ్డి కుషాయిగూడలోని శాంతి భద్రతల విషయం గురుంచి పలు విషయాలు చర్చించడం తో పాటు అసోసియేషన్ సభ్యులకు పలు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. త్వరలో కుషాయిగూడ ప్రాంతంలో శాంతిభద్రతల గురుంచి సీసీ కెమెరాలు వాటి ఉపయోగాల గురుంచి కూడా పలు అవేర్ నెస్ ప్రోగ్రామ్ లు కూడా చేపడుతామని సి ఐ భాస్కర్ రెడ్డి అసోసియేషన్ సభ్యులకు తెలుపడం జరిగింది.

# సింగిరెడ్డి పద్మారెడ్డిని ఘనంగా సన్మానించిన డివిజన్ మహిళలు



## - డివిజన్ ఆదర్శవంతంగా అభివృద్ధి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 4 ( నిజం చెబుతాం)బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ గా సింగిరెడ్డి పద్మారెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ ఆధ్వర్యంలో సింగిరెడ్డి పద్మారెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేసి 5వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు రేణుక,నీతు,లక్ష్మి గీత,రాధిక,సుశీల,లత,శైలజ,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంబాత్రయ క్షేత్రంలో ఘనంగా ఉచిత సామూహిక అక్షర అభ్యాసం

## - బాల్యం నుండి చిన్నారులకు చదువుతోపాటు సంస్కారం అందించాలి. శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామీజీ.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 ( నిజం న్యూస్)బాల్యంనుండిచిన్నారులకు చదువుతోపాటు సంస్కారం అందించాలని అప్పుడే హిందుత్వం నిలబడుతుందని అంబ త్రాయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామీజీ అన్నారు.బిజ్వార్ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అంబత్రాయ క్షేత్రంలో సోమవారం వసంత పంచమి పురస్కరించుకొని క్షేత్రం వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామీజీ ఆధ్వర్యంలో సరస్వతి దేవి హెూమం, ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు, సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు గణపతి ,సరస్వతి మాత సంకల్పం చేసుకుని చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు, ఈ సందర్భంగా ఆదిత్య పరా శ్రీ స్వామీజీ మాట్లాడుతూ బాల్యం నుంచి చిన్నారులకు చదువుతోపాటు సంస్కారం అందించాలని అప్పుడే హిందుత్వం నిలబడుతుందని అన్నారు, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాన్ని ధర్మాన్ని కాపాడాలని కోరారు. మద్యం మాంసాహారం శాశ్వతంగా వదిలిన వారికి స్వామీజీ నుదుటిపై నాలుకపై సరస్వతి మాత మంత్రోపదేశం చేశారు. మద్యం వీడి మాంసం తినడం మానివేసి శాఖాహారులుగా జీవించి కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు. భక్తులకు అక్షరాభ్యాసానికి సంబంధించిన పూజ సామాగ్రి ఉచితంగా అందించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉదయం




అల్పాహారం, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.